13. 3. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 276 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper







జెన్వాడె సంగప్ప బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి

## కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు వద్ద హిందూ శ్మశానవాటిక సమస్యలు పరిష్కరించాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 13**
కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు వద్ద ఉన్న హిందూ స్మశానం లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ల స్మశానం సందర్శన సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని 8వ వార్డు పరిధిలోని పెద్ద చెరువు వద్ద ఉన్న స్మశాన వాటికను బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ల బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, 39 వ వార్డు కౌన్సిలర్ మోటురీ శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణంలో అంతటా ఉన్నట్టుగానే స్మశానం కూడా సమస్యల వలయంలో కూరుకు పోయిందని అన్నారు. చీకటి పడితే కరెంటు కనెక్షన్ లేదు అని, అంత్యక్రియల సమయంలో ఉండాల్సిన కనీస వసతులు లేవని, గత పాలక వర్గం కోట్లకు కోట్లు స్మశానానికి నిధులు కేటాయించారు కానీ వసతులు ఎందుకు ఏర్పాటు చేయలేదని అన్నారు. కాంట్రాక్టు చేసిన వారి తప్పిదమా, లేక బిల్లు రికార్డు చేసిన అధికారుల తప్పిదమా అర్థం కావడం లేదని అన్నారు. వర్షాలకి కొట్టుకుపోయిన రోడ్లు , విద్యుత్ స్తంభాలు ఇంకా మరమ్మత్తులు చేయలేదని స్మశాన వాటిక వద్దకు వాహనం పోవడానికి రోడ్డు సౌకర్యం కూడా లేని దుస్థితికి స్మశానం ఉందని ఇప్పటికి అయినా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అంజన్న ఆశీర్వాద యాత్ర కు తరలిరండి...!

**- కొండగట్టు వరకు పాదయాత్ర.**

**- తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి.**



**కరీంనగర్ వెలుతురు మార్చి 13:**
కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ శనివారం తలపెట్టిన అంజన్న ఆశీర్వాద యాత్ర కు ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి శుక్రవారం నాటి సమావేశం లో కోరారు.ఇటీవల జరిగిన కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకొని మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా కొండగట్టు అంజన్న కు మొక్కులు అప్పజేప్పే క్రమంలో ఈ పాదయాత్ర ను తలపెట్టినట్లు పేర్కొన్నారు.కరీంనగర్ కార్పొరేషన్ పై మొదటిసారి కాషాయపు జెండా ఎగిరేలా సహకరించిన అంజన్న భక్తులకు, హిందుత్వ వాదులకు సేవచేసే భాగ్యం కల్పించిన ఆ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండేలా ఈ పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు.పాదయాత్ర లో పాల్గొనేవారంతా శనివారం ఉదయం 6:30 గం.లకు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం వద్దకు చేరుకొని, అల్పాహారం ముగించుకొని బండి సంజయ్ తో పాదయాత్ర లో పాల్గొనాలని సూచించారు.హనుమాన్ భక్తులు, హిందుత్వ వాదులు,ధర్మాన్ని నమ్ముకున్నవారు, బీజేపీ కార్యకర్తలు తదితర వర్గాల ప్రజలంతా తప్పకుండా హాజరై ఆశీర్వాద యాత్ర ను విజయవంతం చేయాలని కోరారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



**మోత్కూరు మార్చి 13 (వెలుతురు ):**
మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో గల లిటిల్ ఫ్లవర్ పాఠశాల యందు అగ్నిమాపక అధికారులు అగ్ని ప్రమాదాల సంఘటన గురించి,ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. వంట గ్యాస్ సిలిండర్ వెలిగించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెప్పారు. అదేవిధంగా పాఠశాల ఆవరణంలో అగ్ని ప్రమాదాలు జరిగితే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపాల్ ఓ.సత్యానాథ్, అగ్నిమాపక సిబ్బంది ఆర్. భీముడు, డి.నరేష్, బి.రవీందర్ నాయక్, పి.రామకృష్ణ, ఎండి. సిద్దిక్, పాఠశాల సిబ్బంది శోభ, సబిత, ప్రతాప్, నరసయ్య, రవిచంద్రన్, చిట్టిబాబు తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుంది

**- ఎం.ఈ.ఓ సత్యనారాయణ.**




**పాలడుగు మార్చి 13 (వెలుతురు ):**
గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అక్కడే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం నాడు పాలడుగు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ అంతటి భగవంతు ఉపసర్పంచ్ సైదులు ఏ.ఏ.పి.సి. చైర్మన్ ఎం శైలజ, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు కమలాకర్ రెడ్డి,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబానికి 50 కేజీల బియ్యం సాయం



**గుండాల, మార్చి 13 (వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని గంగాపురం గ్రామానికి చెందిన ధార రాములు ఇటీవల ప్రమాదవశత్తు చనిపోవడంతో నిరుపేద కుటుంబమైన ఈ కుటుంబానికి గ్రామ సర్పంచ్ కాళీ మంజుల ఆంజనేయులు 50 కేజీల బియ్యం అందజేసినారు వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రగిరి వెంకన్న, మాజీ సర్పంచ్ ధారా సైదులు, భూష శేఖర్ ,రాములు, నాగరాజు, విక్రం ,రవి, స్వామి ,ఎల్లయ్య, భాస్కర్, పరశురాములు, అంజయ్య ,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఈనెల 15న ఇందిరాపార్క్ వద్ద ఫీజుల పోరు దీక్ష

**- ఫీజు దీక్ష తో కాంగ్రెస్ ప్రభుత్వ కళ్లు తెరిపిస్తం**

**- ఫీజు దీక్ష కు హాజరుకానున్న అఖిలపక్ష పార్టీల నేతలు**

**- 15 న రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఫీజుదీక్ష కు వేలాదిగా తరలి రావని పిలుపు**

**- బిసి విద్యార్థి నేతలు విక్రమ్ గౌడ్, మహేష్ యాదవ్ ల వెల్లడి**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:**
గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 7500 కోట్ల ఫీజుల రియంబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ఫీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని పూర్తిగా అమలు చేయాలని ప్రధాన డిమాండ్ తో ఈనెల 15న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ఫీజు పోరు దీక్షకు అఖిలపక్ష పార్టీల నేతలను ఆహ్వానించామని బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్ లు వెల్లడించారు శుక్రవారం రోజున హైదరాబాదులోని బీసీ భవన్ రాష్ట్ర కార్యాలయంలో ఈనెల 15న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టబోయే ఫీజు పోరు దీక్ష సన్నాహక సమావేశం జరిగింది, అనంతరం జరిగిన మీడియా సమావేశంలో దీక్షకు సంబంధించిన వివరాలను విక్రమ్ గౌడ్, మహేశ్ యాదవ్ లు వెల్లడించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఈబిసి పేద విద్యార్థులు ఉన్నత విద్య చదువుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో 70 వేల కోట్ల రూపాయలను బడా కాంట్రాక్టర్ల విడుదల చేసి బడుగు విద్యార్థులకు 7500 కోట్ల ఫీజుల రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం చాలా సిగ్గుచేటు అంటారు ప్రభుత్వం ఫీజులు మంజూరు చేయకపోవడం మూలంగా కళాశాల యజమాన్యాలు విద్యార్థులను ఫీజులు చెల్లించాలని వేధించడంతో 22 మంది విద్యార్థులు ఇప్పటివరకు ఆత్మహత్య చేసుకున్నారని విద్యార్థుల బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం సాధిస్తే సాధించిన తెలంగాణలో మరొకసారి విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుందని దీనికి ప్రధాన కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని వారు మండిపడ్డారు ఈనెల 16 వ తేదీ నుండి జరిగే బడ్జెట్ సమావేశాలలో ఫీజుల రియంబర్స్మెంట్ ప్రభుత్వం నిధులు విడుదల చేస్తూ నిర్ణయాన్ని ప్రకటించాలని లేదంటే అసెంబ్లీని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 15న హైదరాబాద్ లోని ఇంద్ర పార్క్ వద్ద ఉదయం 10 గంటల నుండి జరిగే ఫీజు పోరు దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, ఈటల రాజేందర్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ అధ్యక్షులు కేటీఆర్, మధుసూదనాచారి, వి శ్రీనివాస్ గౌడ్, ఎల్ రమణ, తలసాని శ్రీనివాస్ యాదవ్ లను, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు, నెల్లికంటి సత్యం, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, ఎంఐఎం నుండి అక్బరుద్దీన్ ఓవైసీ, బీఎస్పీ నుండి ఇబ్రహీం శేఖర్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, జనసేన అధ్యక్షులు శంకర్ గౌడ్, వివిధ బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల నేతలు, విద్యావేత్తలు, మేధావులు, అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు, ఓయూ జేఏసీ నేతలు హాజరుకానున్నట్టు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర నాయకులు ఇంద్రం రజక, పుల్లెంల శివ గౌడ్, వినయ్, బండి గారి రాజు, గూడూరు భాస్కర్ మేరు, వంశీ, ఆవుల శ్రీను, ఏ వెంకటేష్ , ఏ నరేష్ , ఆవుల రాములు,తదితరులు పాల్గొన్నారు

# కాసింపూర్‌లో కుసుమ పంటపై రైతుల ఫీల్డ్ డే

**- శాస్త్రీయ సాగుపై అవగాహన కల్పించిన డీడీఎస్ కేవీకే...**



**జహీరాబాద్ వెలుతురు మార్చి 13:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని కాసింపూర్ గ్రామంలో డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ కృషి విజ్ఞాన కేంద్రం, మెదక్1 ఆధ్వర్యంలో కుసుమ పంటపై రైతుల ఫీల్డ్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. జాతీయ ఆహార నూనెల మిషన్‌నూనెగింజలు (ఎన్‌ఎంఈఓ – ఓఎస్) కార్యక్రమంలో భాగంగా సిఎఫ్ఎల్డి ఆయిల్‌సీడ్స్ (రబీ 2025) కింద ఈ కార్యక్రమం నిర్వహించగా సుమారు 55 మంది రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఎమ్ఎస్ (అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్) మరియు సిఎఫ్ఎల్డి ఆయిల్‌సీడ్స్ ఇన్‌చార్జ్ డా. సాయి ప్రియాంక పగడాల మాట్లాడుతూ డీడీఎస్ కేవీకే ఆధ్వర్యంలో జహీరాబాద్, న్యాల్కల్, రాయకోడ్, కోహిర్ మండలాల్లోని కాసింపూర్, తాటపల్లి, షాపూర్, బోర్గి గ్రామాల్లో సుమారు 50 హెక్టార్లు (125 ఎకరాలు) విస్తీర్ణంలో 50 సిఎఫ్ఎల్డి ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాసింపూర్ గ్రామంలో సాగు చేస్తున్న పిబిఎన్ఎస్ 86 కుసుమ రకం లక్షణాలను రైతులకు



వివరించారు. ఈ రకం పంటకు సుమారు 130135 రోజుల వ్యవధి ఉండటంతో పాటు ముళ్లతో కూడిన స్వభావం, గాఢమైన ఆకుపచ్చ ఆకులు, బలమైన గింజలు మరియు సుమారు 30 శాతం నూనె శాతం కలిగి ఉండటం వంటి ప్రత్యేకతలు ఉన్నాయని తెలిపారు. సరైన పద్ధతుల్లో సాగు చేస్తే హెక్టారుకు 1012 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జహీరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (ఏడిఏ) భిక్షపతి మాట్లాడుతూ సిఎఫ్ఎల్డి కార్యక్రమం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతికతలు చేరుతున్నాయని పేర్కొన్నారు. రైతులు మెరుగైన విత్తన రకాలను అవలంబిస్తూ సేంద్రీయ పద్ధతులు మరియు బయో ఇన్‌పుట్‌ల వినియోగాన్ని పెంచాలని సూచించారు. కుసుమ పంట యంత్రాలతో కోతకు అనుకూలంగా ఉండే పంటగా రైతులు ఎక్కువగా సాగు చేయాలని ఆయన అన్నారు.అడీడీఎస్ కేవీకే సీనియర్ శాస్త్రవేత్త అండ్ హెడ్ డా. సి. వరప్రసాద్ మాట్లాడుతూ దేశంలో నూనెగింజల ఉత్పత్తి ప్రాముఖ్యత, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆహార నూనెల డిమాండ్ మరియు ఆహార నూనెలలో స్వయం సమృద్ధి సాధనలో రైతుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులు అనుసరించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని సూచించారు. ప్లాంట్ ప్రొటెక్షన్ ఎస్‌ఎమ్ఎస్ డా. స్నేహలత కుసుమ పంటలో సమగ్ర పురుగు, వ్యాధి నిర్వహణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్ల ద్వారా అందుబాటులో ఉన్న జీవ ఎరువులు, జీవ పురుగు మందుల వినియోగంపై వివరించారు. మట్టి పరీక్షా ప్రయోగశాల పీఏ మిస్టర్ స్వామి మట్టి పరీక్షల ప్రాముఖ్యత మరియు సమతుల్య పోషక నిర్వహణపై రైతులకు వివరించారు. ఫామ్ మేనేజర్ శ్రీకాంత్ హరిత ఎరువుల వినియోగం, మట్టి సారాన్ని పెంచే పద్ధతులు మరియు రాబోయే ఖరీఫ్ సీజన్‌కు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. వ్యవసాయ విస్తరణ అధికారి రాజు సమతుల్య ఎరువుల వినియోగం, యూరియా అధిక వినియోగాన్ని తగ్గించడం మరియు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు ఈ–కేవైసీ పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. గ్రామ సర్పంచ్ రవి డీడీఎస్ కేవీకే రైతులకు అందిస్తున్న సాంకేతిక సహకారాన్ని అభినందిస్తూ సేంద్రీయ వ్యవసాయం మరియు నూనెగింజల సాగును ప్రోత్సహించాలని రైతులను కోరారు. లబ్ధిదారులైన రైతులు మలేశం, అంజన్న మరియు బాలమ్మ తమ అనుభవాలను పంచుకుంటూ ఈ రకం కుసుమ పంటలో ఉన్న ముళ్ల కారణంగా అడవి పందుల నష్టం తగ్గిందని తెలిపారు. అలాగే పంటలో మంచి కొమ్మల విస్తరణ, పురుగులకు తట్టుకునే లక్షణం కనిపించిందని పేర్కొన్నారు. అనంతరం రైతులు ప్రదర్శన పొలాన్ని సందర్శించి పంట పెరుగుదలను పరిశీలించి శాస్త్రవేత్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ భిక్షపతి, ఏఈఓ రాజు, ఆత్మా బీటీఎం చరణ్, గ్రామ సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, సూపర్వైజర్ మంజులమ్మ, డీడీఎస్ కేవీకే సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు రూ.2 కోట్ల NREGS నిధులు

**- సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం**

**జహీరాబాద్ వెలుతురు మార్చి 13:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. ఉపాధి హామీ పథకం (చీ=జు+ూ) నిధుల ద్వారా రూ.2 కోట్లను మంజూరు చేసి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు జహీరాబాద్ ఎమ్మెల్యే కె. మాణిక్ రావు తెలిపారు. ఈ నిధులతో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ఉన్న మట్టి రోడ్ల కారణంగా ప్రజలు, రైతులు మరియు విద్యార్థులు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో శాశ్వత పరిష్కారంగా సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని ఎమ్మెల్యే మాణిక్ రావు పేర్కొన్నారు. గ్రామాల్లో రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించడం కూడా సులభమవుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి



ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించే దిశగా నిరంతరం కృషి చేస్తోందన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఆయన తెలిపారు. స్థానిక కార్మికులకు ఉపాధి లభించడంతో పాటు గ్రామాల అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా నియోజకవర్గంలోని పలు గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన ఎమ్మెల్యే మాణిక్ రావుకు స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణం జరగడం వల్ల ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.

## సమాజ మార్పు కోసం విద్య కీలకం

**- జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్...**

**జహీరాబాద్ వెలుతురు మార్చి 13:**
సమాజంలో సానుకూల మార్పు రావాలంటే విద్య ఎంతో కీలకమని జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్లో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థి తనకు ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. విద్య ద్వారా వ్యక్తిగత అభివృద్ధి మాత్రమే



కాకుండా సమాజంలో కూడా మంచి మార్పులు తీసుకురావచ్చని ఆయన పేర్కొన్నారు. తన జన్మదినాన్ని వినోద కార్యక్రమాల కంటే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సామాజిక సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ద్వారా వారు మరింత ఉత్సాహంగా చదువుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, రమాదేవి, రేణుక, పూజా తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు మార్చి 13:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని 12వ వార్డు (గడి)లో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. లబ్ధిదారుడు రవి ఆహ్వానం మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి రవి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమం కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, 12వ వార్డు ఇంచార్జి ఇనాయత్, కౌన్సిలర్ అరుణ్ కుమార్, 14వ వార్డు ఇంచార్జి రాజ్ కుమార్, నరేష్ బబ్లూ, నర్సింహా యాదవ్, మోహీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

14. 3. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శనివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 277 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## శ్రీశైలం వెళ్లిన గవర్నర్ శుక్లా

- మన్ననూరులో స్వాగతం పలికన కలెక్టర్



**నాగర్ కర్నూల్,మార్చి13 వెలుతురు:** రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు నాగర్‌కర్నూల్ జిల్లా యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. గవర్నర్ కుటుంబ 5 లో..

## మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం

20 టిఎంసిల గోదావరి జలాలు తరలిస్తాం

అద్భుత నగరాన్ని కాపాడుకునే బాధ్యత మనది

- ఎవరు సూచనలు ఇచ్చినా తీసుకునేందుకు సిద్ధం
- వరదలు వస్తే ప్రజలు నిరాశ్రయులు అవుతున్నారు
- నదులను ఆక్రమించుకోవడం వల్లనే వరదలు
- మూసీ ప్రాజెక్టును విమర్శిస్తున్న వారు అక్కడ ఉండగలరా?
- మూసీ ఇన్వైట్స్’ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, మార్చి13(వెలుతురు):** మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విదేశాల్లో పలు నదులను సందర్శించి అధ్యయనం చేశారని, ఇప్పటికీ బృహత్కార్యాచరణ చేపట్టకపోతే భవిష్యత్ తరాలు క్షమించవన్నారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మూసీ ఇన్వైట్స్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండేళ్లుగా నిపుణులు, అధికారులతో క్షుణ్ణంగా ప్రతి అంశం పరిశీలించామని చెప్పారు. నిజాంలు, బ్రిటీషర్లు సికింద్రాబాద్ నగరాన్ని




నిర్మించారు. ఈసీ, మూసీ వరదల నియంత్రణకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నిర్మించారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తి తీరుస్తున్నాయి. ప్రపంచ పరిణామాలు, పర్యావరణ మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా తప్పులు చేస్తే సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం అని బిఆర్ఎస్‌ను ఉద్దేశించి అన్నారు. మూసీ, 5 లో..

## నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- హాల్ టిక్కెట్ చూపిస్తే ఉచిత బస్సు ప్రయాణం
- సకాలంలో సెంటర్‌కు చేరుకోవాలన్న అధికారులు

**హైదరాబాద్,మార్చి13 వెలుతురు :** తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ భారీగా ఏర్పాట్లు చేసింది. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. హాల్ టిక్కెట్ చూపిస్తే 5 లో..



## ప్రగతి పథంలో పేదల సంక్షేమం

- అభివృద్ధి పనులకు సమాంతర ప్రాధాన్యం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**తిరుమలాయపాలెం వెలుతురు మార్చి 13:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతోందని, సంక్షేమ పథకాలతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి తిరుమలాయపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు 5 లో..

## మూసీ ప్రక్షాళలను ఎప్పుడూ వ్యతిరేకించలే

- ఇళ్లను కూలగొట్టడంపైనే మా అభ్యంతరం
- మూసీ నీటితో రైతులకు మేలు జరిగితే స్వాగతిస్తాం
- మూసీకి ముందు సబర్మతిపై అధ్యయనం చేయండి
- పదేపదే బిజెపిని విమర్శించడం అపండి
- తెలంగాణ బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



**హైదరాబాద్,మార్చి13 వెలుతురు:** మూసీ ప్రాజెక్ట్‌పై బీజేపీకి వ్యతిరేకత లేదని.. కాని పేదల ఇళ్లు కూల్చుడాన్ని మాత్రం వ్యతిరేకిస్తామని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన 5 లో..

## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మోడీ
- కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

**గువాహటి,మార్చి13 వెలుతురు :** అస్సాం అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. రూ.4,500 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేశారు. షెడ్యూల్ ప్రకారం కోకరార్ఝూర్‌లోని బహిరంగ సభలో మోదీ ప్రసంగించాల్సి ఉన్నప్పటికీ వాతావరణ ప్రతికూలత కారణంగా వేదిక వద్దకు చేరుకోలేకపోయారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. అస్సాం అభివృద్ధికి రూ.4,500 కోట్లతో పలు పనులు ప్రారంభించామని, ఇందులో రూ.1,100 కోట్లు బోడోలాండ్ ప్రాంతంలోని రోడ్ల కోసం ఖర్చు చేయనున్నామని చెప్పారు. అస్సాం మేళా ఇనీషియేటివ్ మూడో దశలో అస్సాంలో రోడ్ల అనుసంధానం మరింత పటిష్టమవుతుందని అన్నారు. ఈ




సందర్భంగా కామాఖ్య-చర్లపల్లి అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్, గౌహతి-న్యూ జల్‌పాయ్‌గురి ఎక్స్‌ప్రెస్‌లను మోదీ జెండా ఊపి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ బోడోలాండ్‌ను తప్పుడు హామీలతో దశాబ్దాలుగా వంచించిందని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే బోడోలాండ్ ప్రాంత ప్రజల కలలు 5 లో..

## విద్యార్థులు విజయోస్తు..!

- పది ఫలితాలతో మీరంతా మెరవాలి..
- మీ కన్న తల్లిదండ్రులు మురవాలి.
- నిర్ణీత సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు వెళ్లండి.
- చిన్నారులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ బండి సంజయ్ సందేశం.

**కరీంనగర్ వెలుతురు మార్చి 13:** కన్నవారి కలలను నెరవేర్చేందుకు.. ఉజ్వల భవిష్యత్తును అందుకునేందుకు పదవ తరగతి విద్యార్థులు ఈనెల 14వ తేదీ నుంచి జరిగే పరీక్షలను మంచిగా రాసి ఉత్తీర్ణులు అవ్వాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పరీక్ష రాయనున్న 5 లో..



## గ్యాస్ సరఫరాపై భయాందోళనకు గురి కావొద్దు


- బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు,
- అపోహలను అడ్డు పెట్టుకుని బ్లాక్ చేస్తే ఉపేక్షించేది లేదు,
- జిల్లాలో సమన్వయ కమిటీలతో తక్షణం సమావేశం ఏర్పాటు చెయండి,
- గ్యాస్ కొరత పై జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలి,
- సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలను నమ్మవద్దు,
- గృహ ,ఆసుపత్రులకు,విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ ,ఆశ్రమాలకు ప్రాధాన్యత,
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ,
- కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్ ,మార్చి13 వెలుతురు:** అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ 5 లో..

## అమరావతి నిర్మణాలు మరింత వేగవంతం

- నిర్మాణ పనుల వేగంగా పూర్తికి అనుమతి
- రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులు మంజూరు
- చిన్నతరహా పరిశ్రమల ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి
- 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం
- 'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణకు హాస్టళ్ల ఏర్పాటు
- ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం
- గ్యాస సరఫరాలో ఇబ్బందులు రాకుండా మంత్రుల పర్యవేక్షణ
- ఎపి కేబినేట్ సమావేశంలో కీలక నిర్ణయాలు 5 లో..





## పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు శుభాకాంక్షలు

### - టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:** రాష్ట్రంలో రేపటి నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులందరికీ టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి విద్యా ప్రస్థానంలో కీలకమైన మైలురాయి అని ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్షలను భయం, ఆందోళనలకు లోనుకాకుండా ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని ప్రశాంతంగా రాయాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో పరీక్షలకు సిద్ధమైతే భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించగలరని ఆయన అన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని, ఈ పరీక్షల్లో విజయం సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకుని రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు రాయనున్న ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హృదయపూర్వకంగా అభిలషించారు.

## ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండుగారి రాములు గారి మృతిపై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ శర్మ సంతాపం



**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:** ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు కొండుగారి రాములు గారి మృతిపట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి మరియు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, నిరాడంబర జీవన విధానంతో ప్రజలతో ఎల్లప్పుడూ మమేకమై ఉండే నాయకుడిగా కొండుగారి రాములు గారు ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సామాన్యుడిగా ప్రజల మధ్య తిరిగిన ఆయన మరణం రాజకీయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో రెండు పర్యాయాలు ఇబ్రహైంపట్నం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజాసేవలో విశేష కృషి చేసిన నాయకుడిగా కొండుగారి రాములు చరిత్ర లో నిలిచారు. చిరస్మరణీయులుగా నిలిచిపోతారని అన్నారు. నమ్మిన సిద్ధాంతాల కోసం ప్రజా అభివృద్ధి కోసం కృషి చేసిన ఆయనలాంటి నాయకులు రాజకీయాల్లో చాలా అరుదని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆడంబరాలు, హంగులు, డబ్బు ప్రాధాన్యం పెరిగిన సమయంలో కొండుగారి రాములు గారి నిరాడంబర జీవితం రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. శ్రీ కొండుగారి రాములు గారి మృతిపట్ల తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, త్వరలోనే వారి కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా కలిసి పరామర్శిస్తానని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రసన్నకుమార్ శర్మ తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు శుభాకాంక్షలు

-మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:** రాష్ట్రంలో నేటి నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన దశ అని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఇప్పటివరకు చదివిన పాఠాలను పునరావృతం చేసుకుని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే తప్పకుండా మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు. రాష్ట్రంలో 2676 సెంటర్లలో 5,28,239 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలకు చేరుకుని రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు రాయనున్న ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

## పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు శుభాకాంక్షలు

- ప్రసన్న కుమార్ శర్మ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:** రాష్ట్రంలో నేటి నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ప్రసన్న కుమార్ శర్మ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన దశ అని ప్రసన్న కుమార్ శర్మ పేర్కొన్నారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఇప్పటివరకు చదివిన పాఠాలను పునరావృతం చేసుకుని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే తప్పకుండా మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు.రాష్ట్రంలో విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలకు చేరుకుని రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## అసెంబ్లీ ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయండి

- అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు



**హైదరాబాద్,మార్చి13 వెలుతురు:** ఈనెల 16 వ తేదీ నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్నందున ఇప్పటి వరకు వచ్చిన ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు వెంటనే సమర్పించాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు ఆదేశించారు. సెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో పెండింగులో ఉన్న ప్రశ్నలకు రావాల్సిన సమాధానాలు, సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులతో సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, శాసన మండలి, శాసనసభ సమావేశాల నేపథ్యంలో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ రేపటిలోగా సమాధానాలు పంపించాలని అన్నారు. ప్రధానంగా, నీటిపారుదల, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ పరిపాలన, ఇంధనశాఖ, రెవిన్యూ తదితర శాఖలకు సంబంధించి అధికంగా ప్రశ్నలున్నాయని, వీటన్నింటికీ వెంటనే సమాధానాలు పంపాలని అన్నారు. బ్జడెట్ సమావేశాలు గవర్నర్ ప్రసంగం తో ప్రారంభమవుతాయన్నారు. బ్జడెట్ సమావేశాల నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి ఆదివారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నార ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వార్త చనిపోయింది.. కథనం పుట్టింది!



డా .సూర్యదేవర రామకృష్ణ ,

9490754169

*పాత్రికేయ రంగంలో స్టోరీ టెల్లింగ్ అనేది ఒక కళ. అయితే, గత రెండు దశాబ్దాలలో ఈ కళ ఒక ప్రమాదకరమైన మలుపు తిరిగింది. సమాచారాన్ని అందించడం కంటే, పాఠకుడిని లేదా ప్రేక్షకుడిని ఒక వైపుకు తిప్పుకోవడం ప్రధాన లక్ష్యంగా మారింది. ప్రతి వార్త ఇప్పుడు ఒక సినిమా స్క్రిప్ట్‌లా తయారవుతోంది. అందులో ఒక హీరో, ఒక విలన్, ఉత్కంఠభరితమైన మలుపులు ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. ఈ ప్రక్రియలో అసలు విషయం పక్కకు పోయి, దానికి అల్లిన రంగురంగుల కథనం మాత్రమే మిగులుతోంది. సంక్లిష్టమైన సామాజిక అంశాలను అతి సరళీకృతం చేసి, ప్రజల మెదళ్లలోకి ఒకే రకమైన ఆలోచనను జొప్పించడం వల్ల విశ్లేషణాత్మక ఆలోచన కుంటుపడుతోంది.*

మనకు నచ్చిన విషయాలనే మనకు పదే పదే చూపించే సోషల్ మీడియా అల్గారిథమ్‌లు మనల్ని ఒక ఫిల్టర్ బబుల్ లో బంధిస్తున్నాయి. ఫేస్‌బుక్ లేదా యూట్యూబ్‌లో మనం ఒక రకమైన రాజకీయ లేదా సామాజిక వీడియో చూస్తే, తదుపరివన్నీ అవే వస్తాయి. దీనివల్ల మనకు తెలియకుండానే మన పాత నమ్మకాలు బలపడతాయి. దీనినే మనస్తత్వశాస్త్రంలో కన్ఫర్మేషన్ బయాస్ అంటారు. అంటే, మనం దేనినైతే నమ్ముతామో, దానికి మద్దతు ఇచ్చే సమాచారాన్ని మాత్రమే నిజమని భ్రమిస్తాం. వ్యతిరేక వాదన ఎంత బలంగా ఉన్నా, అది మన నేరేటివ్‌కు సరిపోదు కాబట్టి దానిని తృణీకరిస్తాం. దీనివల్ల సమాజంలో చర్చలు తగ్గి, వాదనలు పెరిగిపోతున్నాయి. నేడు మీడియా సంస్థలు నిష్పక్షపాతంగా ఉండటం అరుదైపోయింది. ఛానెళ్లు లేదా వెబ్‌సైట్లు స్పష్టంగా రెండు వర్గాలుగా విడిపోయాయి. ఒకే ఘటనను ఒక ఛానెల్ అద్భుతమైన విజయంగా చూపిస్తే, మరొకటి ఘోర వైఫల్యంగా చిత్రీకరిస్తుంది. ఇక్కడ వాస్తవం ఒక్కటే కావచ్చు, కానీ దాని చుట్టూ అల్లే కథనం (Narrative) మాత్రం వీక్షకుడి రాజకీయ మొగ్గుపై ఆధారపడి ఉంటుంది. దీనివల్ల ప్రజల మధ్య వైషమ్యాలు పెరుగుతున్నాయి. మనుషులు వాస్తవ ప్రపంచంలో కాకుండా, మీడియా సృష్టించిన ఒక కాల్పనిక ప్రపంచంలో జీవిస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం, ఎందుకంటే చర్చలకు తావులేని చోట ప్రజాస్వామ్యం వికసించదు. నేరేటివ్ పట్ల మనకున్న మక్కువను ఆసరాగా చేసుకుని ఫేక్ న్యూస్ సామ్రాజ్యం విస్తరిస్తోంది. వాస్తవాల కంటే అబద్ధాలు ఆరు రెట్లు వేగంగా వ్యాప్తి చెందుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఎందుకంటే అబద్ధం ఎప్పుడూ ఆకర్షణీయంగా, సంచలనాత్మకంగా ఉంటుంది. ముఖ్యంగా వాట్సాప్ యూనివర్సిటీల్లో వచ్చే సందేశాలు ప్రజల భయాలను లేదా ద్వేషాన్ని రెచ్చగొట్టేలా ఉంటాయి. మన నేరేటివ్‌కు సరిపోయే ఏ అబద్ధాన్నైనా మనం నిజమని నమ్మేయడానికి




సిద్ధంగా ఉన్నాం. ఇది కేవలం తప్పుడు సమాచారం మాత్రమే కాదు, సామాజిక శాంతిని దెబ్బతీసే ఒక ఆయుధం. టెలివిజన్ వార్తలు ఇప్పుడు విజ్ఞానాన్ని ఇచ్చేవిగా లేవు, వినోదాన్ని పంచేవిగా మారుతున్నాయి. TRP రేటింగ్‌ల కోసం వార్తా గదులు రణరంగాలుగా మారుతున్నాయి. యాంకర్లు అరుస్తూ, ఎదుటివారిని దూషిస్తూ చేసే చర్చలు వార్తలను అభాసుపాలు చేస్తున్నాయి. బ్రేకింగ్ న్యూస్ అనే బోర్డు కింద పనికిరాని విషయాలను కూడా అత్యంత ప్రాధాన్యత ఉన్నట్లు చూపిస్తున్నారు. దర్యాప్తు సంస్థలు పూర్తి చేయాల్సిన పనిని స్టూడియోలోనే పూర్తి చేసే మీడియా ట్రయల్స్ వల్ల వ్యక్తుల గౌరవం మంటగలుస్తోంది. సమాచారం (Information) మరియు వినోదం (Entertainment) కలగలిసి ఇన్ఫోటైన్‌మెంట్ గా మారి, జర్నలిజం యొక్క పవిత్రతను దెబ్బతీస్తున్నాయి. ఇంతటి కలుషిత వాతావరణంలో నిజాన్ని గుర్తించడం ఒక పెద్ద సవాలు. కానీ అది అసాధ్యం కాదు. మనం సమాచారాన్ని స్వీకరించే పద్ధతిని మార్చుకోవాలి. ఏదైనా సమాచారం విన్నప్పుడు లేదా చదివినప్పుడు అది మనల్ని విపరీతంగా ఆశ్చర్యపరిచినా, ఆగ్రహానికి గురిచేసినా ఒక్క క్షణం ఆగండి. అది నిజమేనా అని ఆలోచించండి.కేవలం ఒకే టీవీ ఛానెల్ లేదా పత్రికపై ఆధారపడకండి. భిన్నమైన అభిప్రాయాలు ఉన్న మూలాల నుండి సమాచారాన్ని సేకరించండి. అప్పుడే పూర్తి చిత్రం అర్థమవుతుంది. వైరల్ అయ్యే ప్రతి మెసేజ్‌ను షేర్ చేసే ముందు ప్రాథమికంగా గూగుల్ సర్చ్ లేదా ఫ్యాక్ట్ చెకింగ్ వెబ్‌సైట్ల ద్వారా నిర్ధారించుకోండి. పాఠశాల స్థాయి నుండే వార్తలను ఎలా విశ్లేషించాలో పిల్లలకు నేర్పించాలి. ఏది ప్రకటన, ఏది వార్త, ఏది వ్యక్తిగత అభిప్రాయం అనే వ్యత్యాసం పౌరులందరికీ తెలియాలి. మీడియా సంస్థలు తమ వ్యాపార ప్రయోజనాల కంటే సామాజిక బాధ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిజాయితీ లేని వార్తలు స్వల్పకాలిక లాభాలను ఇవ్వవచ్చు కానీ, దీర్ఘకాలంలో ఆ సంస్థ యొక్క విశ్వసనీయతను దెబ్బతీస్తాయి. అలాగే, టెక్నాలజీ సంస్థలు తమ అల్గారిథమ్‌లను మరింత పారదర్శకంగా మార్చాలి. కేవలం ఎంగేజ్‌మెంట్ పెంచుకోవడం కోసం ద్వేషాన్ని రగిల్చే కంటెంట్‌ను ప్రోత్సహించడం మానుకోవాలి. కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో తప్పుడు సమాచారాన్ని గుర్తించే వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలి. వార్తల కంటే కథనం బలపడుతున్న ఈ రోజుల్లో, నిజం అనేది ఒక అరుదైన వస్తువుగా మారిపోయింది. ఒక ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి నిష్పక్షపాతమైన సమాచారం వెన్నెముక వంటిది. ఒక వేళ మనం ఈ నేరేటివ్ యుద్ధంలో వాస్తవాలను కోల్పోతే, భవిష్యత్తులో మన నిర్ణయాలన్నీ భ్రమల ఆధారంగానే ఉంటాయి. మనం చేసే ప్రతి షేర్ , మనం నమ్మే ప్రతి వార్త మన సమాజ గమనాన్ని నిర్ణయిస్తాయి. అందుకే, అప్రమత్తంగా ఉండటం మన కనీస బాధ్యత. నిజం ఎప్పుడూ చేదుగా ఉండవచ్చు, కానీ అది మాత్రమే మనల్ని సరైన మార్గంలో నడిపిస్తుంది. భావోద్వేగాల కంటే వాస్తవాలకు, కథనాల కంటే విశ్లేషణకు పీట వేసినప్పుడే మనం డిజిటల్ యుగంలో నిజమైన స్వేచ్ఛను అనుభవించగలం.

# మార్చి నెలాఖరుకు లక్ష ఇందిరమ్మ ఇళ్లు పూర్తి

### కామేపల్లి మండలంలో రూ. 12.48 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన



**కామేపల్లి వెలుతురు మార్చి 13:** రాష్ట్రంలోని నిరుపేదలందరికీ సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కామేపల్లి మండలంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి పర్యటించిన ఆయన సుమారు 12.48 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.



**అభివృద్ధి పనుల హోరు**

మండల వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మంత్రి పలు బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. జాస్తిపల్లి నుంచి కెప్టెన్ బంజర వరకు రూ. 3.15 కోట్లతో చేపట్టే పనులతో పాటు, లాల్యాతండ నుంచి జగన్నాథ తండ వరకు రూ. 3.33 కోట్లు, ఊటుకూరులో ముత్యాలంపాడు గుడి నుంచి శ్మశాన వాటిక వరకు రూ. 1.80 కోట్లు, తాళ్ళగూడెం పరిధిలో టేకులతండ, పింజరిమడుగు మీదుగా డోర్నకల్ రోడ్డు వరకు రూ. 4.20 కోట్లతో నిర్మించనున్న రహదారులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు మంత్రికి ఘనస్వాగతం పలికారు.

**గత ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజం**

ముచ్చర్ల, పింజరమడుగు గ్రామాల్లో గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించిన అనంతరం మంత్రి సభలో మాట్లాడారు. గత పాలకుల పదేళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లు కూడా నిర్మించలేకపోయారని ఆయన విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలను ఊరించి మోసం చేశారని మండిపడ్డారు. వైఎస్సార్ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను అవహేళన చేసిన వారు, తాము అధికారంలో ఉండి కనీసం ఇళ్లు పూర్తి చేయలేకపోయారని ధ్వజమెత్తారు.

**ఏప్రిల్‌లో రెండో విడత**

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి తెలిపారు. యుద్ధప్రాతిపదికన పనులు సాగుతున్నాయని, మార్చి చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లను పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేస్తామని ప్రకటించారు. వచ్చే ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చి తీరుతామని భరోసా ఇచ్చారు.

**సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష**

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. ముఖ్యంగా పేదింటి మహిళల కష్టాలను గుర్తించి సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఊటుకూరులో జరుగుతున్న అభివృద్ధి పనులను వర్షాకాలం లోపే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడంతో పాటు, స్థానిక ఎమ్మెల్యే కోరిన మరిన్ని రహదారి పనులను ఏప్రిల్‌లో మంజూరు చేస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు.

### ఆవిష్కరణలు, పెట్టుబడులకు

## గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

- మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,మార్చి13 వెలుతురు:** ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు ఫార్మా, డిఫెన్స్, ఏవియేషన్ పరిశ్రమలకు కూడా నగరం కీలక వేదికగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆవిష్కరణలకు, పెట్టుబడులకు గ్లోబల్ హబ్ గా ఎదుగుతోందని చెప్పారు. బ్రిక్స్ దేశాల్లో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులకు అనువైన వాతావరణం, ఆధునిక సాంకేతికతల ప్రభావంపై అధ్యయనం చేయడానికి విచ్చేసిన జర్మన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసింది. 'గ్లోబల్ బ్రి÷-జడెస్' అనే అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు. తెలంగాణలో ఉన్న పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై మంత్రి వారితో చర్చించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా సవాళ్లను ఎదుర్కొనేందుకు వినూత్న విధానాలను అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ముందంజలో ఉందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమలకు నిరంతర విద్యుత్ సరఫరా, నీటి లభ్యతలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వాల మార్పుతో సంబంధం లేకుండా మెరుగైన పారిశ్రామిక విధానాలను కొనసాగిస్తూ పరిశ్రమలకు స్థిరత్వాన్ని కల్పిస్తున్నామని వివరించారు. భౌగోళికంగా భారతదేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ ఏడాది పొడవునా ఆహ్లాదకర వాతావరణం, విభిన్న సంస్కృతుల సమ్మేళనంతో కూడిన కాస్మోపాలిటన్ జీవనశైలితో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే వారికి 'సొంత ఊరు' అనే భావన కలిగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. నగరం దక్షిణ భాగంలో ప్రతిష్ఠాత్మక 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టు వేగంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఇందులో భాగంగా ఏర్పాటవుతున్న ఏఐ సిటీ, నెట్ జీరో సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు. తెలంగాణలో అపారమైన మానవ వనరులు, టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటంతో పరిశ్రమలకు నిపుణుల కొరత తలెత్తే సమస్యే ఉండదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న వృత్తి నిపుణులతో పాటు కొత్తగా ఇంజనీరింగ్ పూర్తి చేసిన యువతను ప్రపంచ స్థాయి సవాళ్లకు సిద్ధం చేయడానికి ప్రభుత్వం స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్ కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నట్టు చెప్పారు. సెమీ కండక్టర్ రంగం తెలంగాణలో వేగంగా విస్తరిస్తోందని, చిప్స్ డిజైన్, తయారీ రంగాల్లో తైవాన్, కొరియా సంస్థలు ఇప్పటికే కార్యకలాపాలు ప్రారంభించాయని వివరించారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు దిగ్గజ కంపెనీలు ముందుకొస్తున్నాయని తెలిపారు. జర్మనీ సాంకేతికత తోడైతే ఇంజనీరింగ్ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకెళ్తుందని శ్రీధర్ బాబు విశ్వాసం వ్యక్తం చేశారు.దేశానికి స్వాతంత్య్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

## శ్రీశైలం వెళ్లిన గవర్నర్ శుక్లా

సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించు కునేందుకు హైదరాబాద్ నుంచి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్‌కు శుక్రవారం సాయంత్రం చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం అనంతరం శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వెళ్లారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో పేదల సంక్షేమం



శంకుస్థాపనలు చేయడంతో పాటు సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు అందజేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండు సంవత్సరాల మూడు నెలల కాలంలోనే కేవలం బీరోలు గ్రామానికి రూ. 29.92 కోట్లు మంజూరు చేయడం గమనార్హం. ఇందులో భాగంగా రూ. 2.59 కోట్లతో బీరోలు నుంచి ఏలువారిగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, రూ. 64 లక్షలతో ఎస్సీ కాలనీలో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి భూమి పూజ చేశారు. అలాగే బంధంపల్లిలో రూ. 5.50 కోట్లతో దమ్మాయిగూడెం నుంచి సోలిపురం రోడ్డు మధ్య నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గతంలో పెండింగ్‌లో ఉన్న రోడ్ల పనులు, కల్వర్టుల నిర్మాణం, చెరువు మరమ్మత్తులు వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేశామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తూ రైతులకు అండగా నిలుస్తున్నామన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు సామాన్యుడి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో 72 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు భరోసా కల్పించామని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలతో పేదల చెంతకు చేరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఆకేరు వాగు ముంపునకు గురైన రాకాసితండా బాధితులను మంత్రి పరామర్శించి, వారికి ఇందిరమ్మ గృహాల మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా ప్యాకెట్లను పంపిణీ చేశారు. అంతకుముందు గ్రామంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి, ఆలయ ధర్మకర్తలను శాలువాలతో సత్కరించారు.

## విద్యార్థులు విజయోస్తు..!

లి5, 17,727లి మంది విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. పరీక్ష కేంద్రాలకు సమయానికన్నా అరగంట ముందు కచ్చితంగా వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం లో పరీక్ష రాయనున్న విద్యార్థులందరికీ ముందస్తుగా అభినందనలు తెలిపారు. విద్యార్థులకు చదువుపై ఉన్న ఆసక్తిని దృష్టిలో పెట్టుకొని తాను పదవ తరగతి చదివే పేద విద్యార్థులందరికి దాదాపుగా 20వేల మందికి ఉచితంగా సైకిళ్లను అందించాననే విషయాన్ని గుర్తు చేశారు. దీంతో పాఠశాలకు విద్యార్థులంతా సకాలంలో వెళ్లేందుకు అవకాశం దక్కిందని చెప్పారు. అంతేకాకుండా పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజును తాను చెల్లించానని దీంతో వారి తల్లిదండ్రులకు కొంత ఆర్థిక భారం తప్పిందన్నారు. పరీక్షల సమయంలో అనవసరమైన ఆందోళన ఒత్తిడికి గురి కాకూడదని ఇన్నాళ్లు శ్రద్ధతో చదివిన సబ్జెక్టులను పునశ్చరణ చేసుకొని మంచిగా పరీక్ష రాయాలని హితవు పలికారు. గతేడాది పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ జిల్లా ఉత్తీర్ణతా పరంగా లిఆరో స్థానంలోలి సిరిసిల్ల జిల్లా లిఐదవ స్థానంలోలి నిలిచిందని.. ఈసారి తప్పకుండా ఈ రెండు జిల్లాలు లిమొదటిలి లిరెండవ స్థానాల్లోలి నిలిచి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. మరోవైపు అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు పోలీసులు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు రవాణా పరంగా ట్రాఫిక్ పరంగా ఇబ్బంది ఉండకుండా చూడాలని సూచించారు. తాను ఈ నెల 14వ తేదీన చేపడుతున్న కొండగట్టు అంజన్న పాదయాత్ర సమయంలోను ఎక్కడ కూడా విద్యార్థులకు అసౌర్యం కలగకుండా చూసుకుంటామని ఈ దిశగా నాయకుల్ని, కార్యకర్తలను సమాయత్తం చేశామన్నారు. పరీక్ష కేంద్రాలను విద్యార్థులకు తగిన వసతులను కల్పించాలన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా వారికి ఫ్యాన్ల సదుపాయంతో పాటు మంచినీళ్లు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. మరోవైపు విద్యార్థులను తల్లిదండ్రులు క్షేమంగా పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లి జాగ్రత్తగా ఇంటికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి పరీక్ష లో పాసై ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని లిశత శాతం ఫలితాలులి సాధించాలని లిఆల్ ది బెస్ట్లి చెప్పారు.

## అసోంలో రూ.4,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు

సాకారమయ్యాయని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు అస్సాంలో కాంగ్రెస్‌కు ప్రజలు ఉద్వాసన చెప్పి బీజేపీ-ఎన్డీయేకు అవకాశం ఇవ్వడంతో చిత్తశుద్ధితో తాము అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ వివిధ గ్రూపుల మధ్య అసంతృప్తిని పెంచితే, శాంతి కోసం బీజేపీ పాటుపడిందని, బోడో పీస్ ఒప్పందంపై సంతకం చేసి అన్ని ప్రధాన సంస్థలు, గ్రూపులను ఏకతాటిపైకి తెచ్చిందని చెప్పారు. అస్సాంలో చొరబాటుదారులను కాంగ్రెస్ ప్రోత్సహించిందని, గిరిజనుల భూములను అక్రమంగా చొరబాటుదారులకు కట్టబెట్టిందని మోదీ విమర్శించారు. అయితే గిరిజనుల భూములు వారికే తిరిగి ఇప్పించేందుకు ముఖ్యమంత్రి శర్మ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. దీనికి ముందు, అస్సాంలో రెండ్రోజుల పర్యటన కోసం గౌహతి వచ్చిన మోదీకి రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ, పలువురు రాష్ట్ర మంత్రులు, సీనియర్ అధికారులు సాదర స్వాగతం పలికారు.

## నేటినుంచి తెలంగాణ పదో తరగతి పరీక్షలు

దిగాల్సిన చోటు వరకు ఉచితంగా ప్రయాణం కల్పిస్తారు. ఇకపోతే పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని అధికారులు సూచించారు. ఐదు నిముషాల ఆలస్యాన్ని పరిగణనలోకి తీసుకుంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో 5,17,727మంది రెగ్యులర్, ఒకసారి ఫెయిలైన 10,512మంది విద్యార్థులు ఉన్నారు. ఈసారి ప్రైవేటు పాఠశాల నుంచి అత్యధికంగా 2,50,015 విద్యార్థులుండగా, ప్రభుత్వ బడుల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. హాల్ టికెట్లు ఇప్పటికే అన్ని పాఠశాలకు పంపించామని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పాఠశాల గుర్తింపు తెలియకుండా సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు పరీక్షకు రావాలని కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 144 ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటుచేశామన్నారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30వరకు ఉంటాయి. పదవ తరగతి పరీక్షల సమయం సమీపిస్తున్న కొద్ది విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. ఒత్తిడిని జయించడానికి విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళికబద్ధంగా చదివితే మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతారని నిపుణులు సూచిస్తున్నారు. ఇతర ఆలోచనలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరీక్షల సమయంలో సెల్‌ఫోన్, టీవీ వైపు మనస్సు మరలకుండా చూసుకోవాలి. ప్రతిరోజూ విద్యార్థి ఏర్పాటు చేసుకున్న టైం టేబుల్ ప్రకారం చదువు కోవాల్సి ఉంటుంది. సందేహాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. అందుకోసం తరగతి ఉపాధ్యాయులు లేదా, మంచి స్నేహితులు, సీనియర్ల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవాలి.పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇంట్లో చక్కటి వాతావరణం కల్పించాలి. విద్యార్థిలో ఆత్మ విశ్వాసం పెంపొందించేందుకు ప్రతిక్షణం కృషి చేయాలి. అవసరమైన ధైర్యం అందివ్వాలి. పిల్లలు ఎక్కువ సమయం చదువుకే కేటాయిస్తారు కనుక వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. సమయానుకూలంగా విద్యార్థికి తగిన పౌష్టికాహారం అందించే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. సమయానికి తగినంత నిద్రపోయేలా కూడా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేశాం. ఇప్పటికే రెండు ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పించాం. గణితం, సైన్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులలో మంచి మార్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మార్చి 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలను నిర్వహిస్తున్నాం అని అధికారులు వివరించారు.

## మూసీ ప్రక్షాళలను ఎప్పడూ వ్యతిరేకించలే

వ్యాఖ్యలకు కౌంటర్‌గా రాంచందర్ రావు శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడారు. మూసీపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ పట్ల బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మూసీ నది పునరుజ్జీవనానికి కానీ.. మూసీ ప్రాజెక్ట్‌ను కానీ బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. మూసీ నది హైదరాబాద్ నగరం నుంచి కృష్ణానదిలో కలిసే వరకు పరిశుభ్రంగా ఉండాలని.., అందులో స్వచ్ఛమైన నీరు ప్రవహించాలని.. ఆ నీరు రైతులకు సాగునీటి కోసం ఉపయోగపడాలని తమ పార్టీ కోరుకుంటోందని తెలిపారు. అయితే ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కానీ, మంత్రి పొన్నం ప్రభాకర్ కానీ.. బీజేపీపై రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కానీ మూసీ విషయంలో బీజేపీ వైఖరి మొదటి నుంచీ ఒకటేనని గుర్తు చేశారు. మూసీ నది తప్పకుండా పునరుజ్జీవనం కావాలని తమ పార్టీ ఇప్పటికీ చెబుతుందన్నారు. కానీ 'గాంధీ సరోవర్' పేరుతో అక్కడ నివసిస్తున్న పేద, మధ్య తరగతి కుటుంబాల ఇళ్లను కూల్చడం అంగీకారయోగ్యం కాదన్నారన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ వంటి ప్రాంతాల్లో చట్టబద్ధంగా నిర్మించిన ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆ ఇళ్లను కూల్చకుండానే మూసీని శుద్ధి చేయవచ్చునన్నారు. సబర్మతి నదిని ఉదాహరణగా తీసుకునే వారు.. ముందుగా అసలు అక్కడ ప్రాజెక్టు ఎలా ఏర్పాటు చేశారో తెలుసుకోవాలంటూ కీలక సూచన చేశారు. ఒకప్పుడు సబర్మతి సైతం మూసీలా కాలుష్యంతో, దుర్వాసనతో ఉండేదని గుర్తుచేశారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత.. నర్మదా నది నుంచి నీటిని సబర్మతికి మళ్లించి, నదుల అనుసంధానం చేయడం ద్వారా ఆ నదిని శుభ్రపరిచారని చెప్పారు. అక్కడ నివసిస్తున్న పేద కుటుంబాలను ముందుగా పునరావాసం కల్పించి.. ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టు చేపట్టారని గుర్తు చేశారు. సుమారు 4 వేల కుటుంబాలకు ప్రత్యామ్నాయ గృహాలు ఇచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజల జీవితం దెబ్బతినకుండా జరిగేదే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. మధుబన్ పార్క్, విఘ్నేశ్వర్ కాలనీ తదితర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలను నిరాశ్రయులను చేయడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అభివృద్ధి పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లు కూల్చడం అన్యాయమన్నారు. గాంధీ సరోవర్ కోసం భూమి అవసరమైతే ప్రాజెక్టును రియలైన్ చేసుకోవచ్చని సూచించారు. ఒక్క ఇల్లు కూడా దెబ్బతినకుండా ప్రణాళిక రూపొందించాలన్నారు. గాంధీ విగ్రహం నిర్మించాలనుకుంటే వెయ్యి అడుగులైనా, రెండువేల అడుగులైనా ఆకాశాన్ని తాకేలా నిర్మించొచ్చని, దానికి బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కానీ పేదల ఇళ్లు కూల్చి వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తే మాత్రం బీజేపీ తప్పకుండా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. ముందుగా మూసీని శుద్ధిచేసి, ఆ తర్వాత అభివృద్ధి పనులు చేపట్టాలని, దానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. దేశంలో గ్యాస్, ఆయిల్, డీజిల్, పెట్రోల్ దొరకవని ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని అన్నారు. రాహుల్ గాంధీ వంటి కాంగ్రెస్ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో యుద్ధాలు, ఉద్రిక్తతలు ఉన్నప్పుడు వాటి ప్రభావం ప్రపంచవ్యాప్తంగా, భారతదేశంపైనా కనిపించవచ్చని, కానీ అదే పేరుతో దేశంలో కొరత వస్తుందని భయాందోళనలు సృష్టించడం సరికాదన్నారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్, ప్రధాని నరేంద్ర మోదీ.. సంబంధిత దేశాల నాయకులతో మాట్లాడి, భారతదేశానికి రావాల్సిన చమురు, గ్యాస్ సరఫరా హోర్ముజ్ జలసంధి ద్వారా అంతరాయం లేకుండా దేశానికి చేరేలా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. భారతదేశం ఒకే ప్రాంతంపై ఆధారపడదని, దాదాపు 40 శాతం ముడి చమురు ఇతర దేశాల నుంచీ వస్తోందని చెప్పారు. అందువల్ల దేశంలో గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్ కొరత ఉండదన్నారు. యుద్ధ పరిస్థితుల వల్ల రవాణాలో స్వల్ప ఆలస్యాలు ఉండొచ్చని.. కానీ ఇంధన కొరత మాత్రం ఉండదని స్పష్టం చేశారు. ప్రపంచంలో ఎలాంటి పరిస్థితులు వచ్చినా భారత ప్రజలు వాటిని ఎదుర్కొనే శక్తి కలిగిన వారని చెప్పారు. అలాంటి సమయంలో నాయకులు.. ప్రజల్లో ధైర్యం నింపాల్సిందే తప్ప, భయాందోళనలు కలిగించడం పెద్ద తప్పు అని పేర్కొన్నారు. దేశంలో గృహ వినియోగ ఎల్‌పీజీ, గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత ఉండదని ప్రధాని ఇప్పటికే స్పష్టం చేశారని గుర్తు చేశారు. సాధారణ ప్రజలకు ఇంధన సరఫరా నిరంతరం కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందన్నారు. అందువల్ల వాస్తవాలు తెలుసుకోకుండా ప్రజల్లో భయాందోళనలు కలిగించే వ్యాఖ్యలు చేయడం సరికాదని బీజేపీ రాంచందర్ రావు తెలిపారు.

# మూసీ అభివృద్ధిని బాధ్యతగా తీసుకున్నాం

ఈసీ సంగమ స్థానం లంగర్ హౌస్ వద్ద బాపూ ఘాట్‌ను పర్యాటక కేంద్రం చేస్తాం అన్నారు. కృష్ణా, గోదావరి జలాలతో ప్రజల దాహార్తి తీర్చాలని ప్రయత్నించాం. గోదావరి జలాలు 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టామని అన్నారు. మూసీలో నిరంతరం 2.5 టీఎంసీల గోదావరి జలాలు ప్రవహించేలా చర్యలు తీసుకుంటున్నాం. మిగతా 17.5 టీఎంసీల గోదావరి జలాలతో హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చేయత్నం చేస్తున్నాం. ఎంతో ఘనమైన మూసీ చరిత్ర కాలగర్భంలో కలిసిపోతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను కాలగర్భంలో కలిపేద్దామా అని ప్రశ్నించారు. మేం చేపడుతున్న ప్రాజెక్టు ఎవరికీ వ్యతిరేకం కాదు. పాతబస్తీలో మెట్రో, రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అభివృద్ధి పనుల కోసం రూ. వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం అని వివరించారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను పునరుద్ధరిస్తున్నాం. అందుకు ప్రజలు మాకు ఘన స్వాగతం పలుకుతున్నారు. మూసీ అభివృద్ధిని అడ్డుకుంటున్నవాళ్లు.. మూసీ పక్కన నివసిస్తారా? అలాంటి వాళ్లకు కంటెయినర్ హౌస్‌లు ఇస్తా.. అక్కడ నివసిస్తారా? మూసీకి వరదలొస్తే వేలాదిమంది నిరాశ్రయులవుతున్నారు. నీళ్లు ప్రవహించే ప్రాంతాలను మనం ఆక్రమించుకోవడం వల్లే వరదలొస్తున్నాయి. మూసీ ప్రక్షాళన చేయకపోతే నల్గొండ ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. భవిష్యత్ తరాలకు కోలుకోలేని దెబ్బ తగులుతుంది. వారి బాధల్ని కూడా పరిగణలోకి తీసుకొని ప్రాజెక్టుపై ముందుకు వెళ్తున్నాం. దీనికి అందరి సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు.మూసీ ప్రాజెక్టుపై కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజల్ని ఆందోళనకు గురి చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మరికొందరు అసంపూర్తి సమాచారంతో తప్పుడు ప్రచారం చేశారన్నారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. ఇతర దేశాలు వేగంగా అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని తెలిపారు. మనం కూడా అభివృద్ధి వైపు పయనించాలనే మూసీ పునరుజ్జీవం చేస్తున్నట్లు సీఎం రేవంత్ వివరించారు. ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం ఇచ్చారన్నారు. వారికి తాము కాపాలదారులుగా ఉంటామని స్పష్టం చేశారు.

సింగపూర్, దుబాయ్, లండన్, సియోల్ నగరాలలో తాను పర్యటించానని చెప్పారు. మనకు ఏం అవసరమో అక్కడ స్టడీ చేసి వచ్చామన్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లోనే ఆర్థిక వ్యవస్థ విరాజిల్లిందన్నారు. గొప్ప నగరం హైదరాబాద్‌ను నిజాం రాజులు మనకు అందించారని తెలిపారు. వందేళ్ల క్రితం నిర్మించిన జలాశయాలు నేటికీ ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయని చెప్పారు. మూసీ అభివృద్ధి బాధ్యతాయుతంగా చేపట్టాలని ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. తమకు పొలిటికల్ డిఫరెన్స్ ఉండొచ్చు.. కానీ పొలిటికల్ పెరాలసిస్ లేదని కుండబద్దలు కొట్టారు. మూసీ పునరుజ్జీవనాన్ని బీఆర్ఎస్, బీజేపీలు ఎందుకు వ్యతిరేకిస్తున్నాయని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వ్యతిరేకించడం కాదు.. ఎలా చేద్దామో సలహా ఇవ్వండంటూ ఆయా పార్టీల అధినేతలు, అగ్రనేతలకు సీఎం రేవంత్ సూచించారు. మీ సలహాలు స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ అభివృద్ధి జరగొద్దా? అని ఆయా పార్టీల నేతలకు సీఎం రేవంత్ ఈ సందర్భంగా చురకలంటించారు. అపార మేధో సంపత్తి ఉందని చెప్పేవారు ప్రాజెక్టుల్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. పాలసీలు, వర్కింగ్ స్టైల్ మార్చుకున్నామని చెప్పారు. కొద్దిమంది ముఖ్యమంత్రులే ప్రజలకు గుర్తున్నారని పేర్కొన్నారు. వారు వేసిన పునాదులే అలా గుర్తుంచుకునేలా చేశాయని చెప్పారు. ఎంతసేపు రంగారెడ్డి జిల్లా గురించే ఆలోచిస్తున్నారన్నారు. నల్గొండ జిల్లా గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించారు. మేం తెచ్చే ప్రాజెక్ట్ ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. బుల్‌డోజర్లతో కూల్చేస్తున్నారని అంటున్నారని చెప్పారు. అవి చదువుకున్నవాళ్లు మాట్లాడే మాటలా అని ప్రతిపక్షాలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టును అడ్డుకునే వాళ్లు మూడు నెలలు అక్కడ నివసిస్తారా? అంటూ ప్రతిపక్ష పార్టీలకు చెందిన అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కన్యాకుమారి లాగా బాపూఘాట్ కూడా రెండు నదుల సంగమం అని ఎంతమందికి తెలుసునని ప్రశ్నించారు. గోదావరి జలాల్లో 20 టీఎంసీలను మూసీకి తరలించే పనులు చేపట్టినట్లు తెలిపారు. గాంధీ విగ్రహానికి సుమారుగా రూ.75 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ వాళ్లు అంబేద్కర్ విగ్రహానికి కోట్లు ఖర్చు చేస్తే తాము వ్యతిరేకించలేదని సీఎం రేవంత్ చెప్పారు.

## అమరావతి నిర్మణాలు మరింత వేగవంతం

**అమరావతి,మార్చి13 వెలుతురు:**

అమరావతిలో ప్రతిష్ఠాత్మకమైన సచివాలయం, ప్రభుత్వ విభాగాధిపతుల టవర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భవనాల్లో మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ÷ూజధానిలో తెలుగు సంస్కృతిని చాటిచెప్పేలా రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. దీనిలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం నుంచి సాగునీటి ప్రాజెక్టుల వరకు పలు అంశాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో శుక్రవారం జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశర చేసింది. చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి కల్పించాలని నిర్ణయించారు. దీనికోసం 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నారు. మహిళా ఉద్యోగుల కోసం 'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణ సౌకర్యాలు కలిగిన హాస్టళ్లను ఏర్పాటు చేయనున్నారు. పోలీసు శాఖలో 300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్ స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంఎ÷-లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలను చేర్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్నారు. పోలవరం ప్రాజెక్టులో కీలకమైన పనుల కోసం దాదాపు రూ.48 కోట్లను అదనంగా కేటాయించారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని, ఆ లోపు కాలువలు, డ్రెయిన్ల మరమ్మతుల కోసం 'జలధార' కార్యక్రమాన్ని ఏప్రిల్ 2 నుంచి 90 రోజుల పాటు చేపట్టాలని సీఎం ఆదేశించారు. అమరావతి అభివృద్ధి, ఉపాధి సృష్టి, జలవనరులు, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యాటకం, విద్యుత్ అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఆర్డీఏ నిర్ణయాలకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.తిరుపతి, విజయవాడ, విశాఖ అప్పీల్ కార్యాలయాల పరిధిపై నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ చట్ట గెజిట్‌కు ఆమోదం పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలు చేర్చే ప్రతిపాదనలను కేంద్రానికి పంపే అజెండాకు అమోదం. పోలవరం ప్రాజెక్ట్ హెడ్ వర్క్స్‌లో అదనపు గ్రానైట్ కొనుగోలు, లైనింగ్ పనులకు రూ.23.47 కోట్లు కేటాయింపు, పోలవరం ప్యాకేజ్-64 పనులకు రూ.24.51 కోట్లు మంజూరుకు అనుమతి లభించింది. ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్‌లో అత్యవసర మరమ్మతు పనులకు నిధుల మంజూరు చేస్తూ ఆమోదించింది. క్యాబినెట్‌లో అజెండా అంశాలు ముగిసిన తర్వాత వివిధ అంశాలపై సీఎం చర్చించారు. గ్యాస్ కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. కొందరు గ్యాస్‌కు బదులుగా ఎలక్ట్రిక్ స్టవ్‌లు వాడుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎలక్ట్రిక్ స్టవ్‌లతో విద్యుత్ డిమాండ్ పెరగడంతో పరిస్థితి పర్యవేక్షించాలని సీఎం సూచించారు. ఏప్రిల్ 2న శాఖల పనితీరుపై నివేదికలు ఇస్తానని, వాటి ఆధారంగా సమీక్ష చేసుకొని పురోగతి సాధించాలని సూచించారు. ఏప్రిల్ 2 నుంచి 90 రోజులపాటు జలధార కార్యక్రమం చేపట్టాలన్నారు. కాలువలు, డ్రెయిన్లు శుభ్రం చేయించి భూగర్భ జలాలను పెంచాలన్నారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. చివరి ఎకరానికి కూడా నీరిచ్చేలా జలధార కార్యక్రమం జరగాలని సీఎం ఆదేశించారు. కేబినెట్ అజెండా ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు గ్యాస్ సరఫరా, విద్యుత్ వినియోగంపై చర్చించారు. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. గ్యాస్ కొరత వల్ల ప్రజలు ఎలక్ట్రిక్ స్టవ్‌ల వైపు మళ్లుతున్నారని, దీనివల్ల విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 2న ప్రభుత్వ శాఖల పనితీరుపై నివేదికలు విడుదల చేస్తానని.. ఆ ఆధారంగా మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని మంత్రులకు దిశానిర్దేశంచేశారు.

# గ్యాస్ సరఫరాపై భయాందోళనకు గురి కావొద్దు

ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72శాతం బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు.



ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహ వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సంపాదకీయం.. రాహుల్..అపరిపక్వ విపక్షనేత !




భారత ప్రజాస్వామ్యంలో విపక్ష నేత అంటే బురదజల్లే నేత అని అర్థం రూఢి అవుతోంది. అధికారంలో ఏ పార్టీ ఉన్నా విపక్షంలో ఉన్నవారు నాలుగు రాళ్లు వేయడం, ఇంత బురద జల్లడం, ప్రభుత్వం ఏం చెబుతుందో తెలుసుకోకుండానే సభనుంచి నిష్క్రమించడం పరిపాటిగా మారింది. సరిగ్గా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ ఇప్పుడు అదే పాత్రలో ఒదిగి పోయారు. పశ్చిమాసియా యుద్ధంతో ప్రపంచమంతా వణుకుతోంది. అమెరికా, ఇజ్రాయిల్ ఆయుధ బలంతో ఇరాన్‌ను ధ్వంసం చేయడం ద్వారా ప్రపంచంలోని మారుమూల పల్లె కూడా ప్రభావితం అవుతోంది. మనవద్ద గ్యాస్, ఇంధన కొరతలను ఎదుర్కొంటున్నాం. ఇదేమీ మోడీ తెచ్చుకున్న విపత్తు కాదు. లేదా కావాలని కోరుకున్నదీ కాదు. అధికారంలో కాంగ్రెస్ ఉండివుంటే ఇంతకన్నా దారుణంగా ఉండేది. ఎందుకంటే బిజెపి అధికారంలోకి వచ్చిన తరవాతనే క్రూడాయిల్ దిగుమతి పెరిగింది. ఇంధన సామర్థ్యం పెరిగింది. దేశంలో రిఫనరీల సామర్థ్యం పెంచి వ్యాపారం చేసుకునే స్థాయికి ఎదగింది. గ్యాస్ అందరికీ అందుబాటులోకి వచ్చింది. మారుమూల పల్లెలకు సైతం గ్యాస్ చేరుతోంది. ఇతర దేశాలకు కూడా ఇంధనం సరఫరా చేసే స్థాయికి భారత్ ఎదిగింది. వివిధ దేశాలతో సత్సంబంధాలే ఇందుకు నిదర్శనం. ఇంత సంక్షోభంలోనూ ఇరాన్ మనపట్ల సానుకూలంగా ఉందంటే, మనం అనుసరిస్తున్న విదేశాంగ విధానమే కారణం. రాహుల్ చెప్పటినట్లు నడుచుకుంటే దేశం ఏనాడో భ్రష్టు పట్టిపోయేది. ఇకపోతే ఈ సంక్షోభంలోనూ మనం బంగ్లాదేశ్‌కు ఇంధనం సరఫరా చేయగలి గాం. అయితే ఇవేవీ గమనించకుండా పార్లమెంటులో రాహుల్ చేసిన ప్రసంగం చిన్నపిల్లవాడికన్నా అధ్వాన్నంగా ఉంది. విపక్షనేతకు సమస్యలు, పరిస్థితులు తెలిసి ఉండాలి. కానీ దేశంలో ప్రస్తుతం నెలకొన్న వంట గ్యాస్ కొరతకు, ఎప్‌స్టిన్ ఫైల్స్‌లో పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి పేరు ఉండడానికి సంబంధం ఉందంటూ విపక్షనేత రాహుల్ గాంధీ లోక్‌సభలో గురువారం చేసిన ఆరోపణలు ఆయన అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. రాజకీయ పరిపక్వత లేని నేత విపక్ష నేతగా ఉన్నందుకు సిగ్గుపడాలి. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా వంట గ్యాస్ కొరత ఏర్పడింది. అయినా కేంద్రం దానిని మానిటర్ చేస్తోంది. ఇంధన భద్రతపై ప్రభుత్వం రాజీ పడినందువల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని రాహుల్ చేసిన విమర్శలు దేశం పట్ల ఆయనకున్న అవగాహన ఇదేనని అర్థం చేసుకోవాలి. దేశ ఇంధన అవసరాలపై అమెరికా ఆంక్షలు విధించే స్థితికి తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. మనం ఆయిల్‌ను ఎవరి నుంచి కొనుగోలు చేయాలి, గ్యాస్‌ను ఎక్కడి నుంచి తీసుకురావాలి అన్న నిర్ణయాలను అమెరికాకు విడిచిపెట్టాం అనడంలో అర్థం లేదు. విదేశాల నుంచి వాణిజ్యానికి కూడా కొన్ని పరిమితులు ఉంటాయి. రష్యా నుంచి ఆయిల్ కొనాలా, వద్దా అన్నది కూడా వాణిజ్య ఒపపందాలకు ముడిపడి ఉన్న అంశం. ఈ మాత్రం తెలియని వ్యక్తి విపక్ష నేతగా ఎలా ఉంటున్నారో ప్రజలు తెలుసుకోవాలి. ఇకపోతే మాట్లాదేదంతా మాట్లాడిన అన్నా చెల్లెళ్లు రాహుల్, ప్రియాంకలు ప్రభుత్వం సమాధానం ఇచ్చే వరకు వేచి చూడకుండా సభ నుంచి నిష్క్రమించారు. ఇది చాలు..వారు ఎంత చిత్తశుద్దిగా ఉన్నారో తెలియడానికి. బయటకు వెళ్లి ధర్నాలు చేయడం తప్ప రాహుల్‌కు తెలిసిందేమీ లేదు. ఇదంతా ఒక ఎత్తయితే ఇరాన్ మన దేశం పట్ల చాలా సానుకూలంగా ఉండడంతో తొలి చమురు నౌక భారత్ చేరుకోగలిగింది. అలాగే రష్యా నుంచి మనం ఇంధన దిగుమతులకు అమెరికా తలూపింది. ఇవన్నీ కూడా విదేశాంగ నీతిలో ఓ భాగం. ఇకపోతే ఈ యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియదు. అందువల్ల దేశంలో ఉన్న ఇంధన వనరులను జాగ్రత్తగా వాడుకోవాల్సిందే. తమ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ అక్రమంగా సాగిస్తున్న యుద్ధానికి సహకరిస్తున్న స్థావరాలను మూసివేయల్సిందిగా పొరుగున గల గల్ఫ్ అరబ్ దేశాలను ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా ముజ్తబా ఖమేనీ కోరారు. లేనిపక్షంలో వాటిపై దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఇరాన్ సుప్రీంనేతగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమంపై తీవ్రంగానే స్పందించారు. పూర్తిగా సాధించేవరకు ప్రతీకారానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. కీలకమైన హోర్ముజ్ జలసంధిని గురువారం కూడా మూసివేయాలని ఆదేశించారు. ఇంత జరుగుతున్న ట్రంప్ ఇంకా తన వంకర బుద్ధిని మార్చుకోవడం లేదు. ముడి చమురు ధరల కన్నా కూడా ఇస్లామిక్ రిపబ్లిక్ 'దుష్ట సామ్రాజ్యాన్ని' నిలువరించడమే తమకు మరింత ముఖ్యమని ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆయన దుర్మార్గాన్ని బయటపెడుతున్నాయి. చమురు ద్వారా లాభాలు ఆర్జించడం కన్నా ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా అడ్డుకోవాలన్నదే ప్రాధాన్యత అని చెప్పారు. ఇరాన్ అణుశక్తిని సమకూర్చుకోవడాన్ని అనుమతించేది లేదంటూ వ్యాఖ్యానించారు. 'పని పూర్తి చేయాలని' అమెరికా కృతనిశ్చయంతో ఉన్నదని ట్రంప్ తెలిపారు. యుద్ధంలో సమర్థవంతంగా విజయాన్ని సాధించామని, అయినప్పటికీ సైనిక చర్యలు కొనసాగుతాయని ఆయన అన్నారు. అయితే తాను ఎప్పుడు అనుకుంటే అప్పుడే యుద్ధం ముగుస్తుందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను ఇరాన్ తిప్పికొట్టింది. యుద్ధం ముగింపుపై నిర్ణయం తీసుకోవాల్సింది తామేనని స్పష్టం చేసింది. యుద్ధాన్ని ముగించేందుకు మూడు షరతులు విధించింది. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, చట్టబద్ధమైన హక్కులను గుర్తించాలని, నష్టపరిహారం చెల్లించా లని, భవిష్యత్తులో ఎలాంటి దురాక్రమణలు జరగకుండా అంతర్జాతీయ సమాజం హామీ ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆ మూడు షరతులు నెరవేరుస్తామని హామీ ఇస్తేనే యుద్ధాన్ని ముగిస్తామని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అందువల్ల ఇప్పట్లో అ కుంపటి చల్లారదని తేలిపోయింది. మనవరకు మనం ఇంధన అవసరాలు తీర్చుకోవడం ముఖ్యం. దేశంలో ఇంధన సంక్షోభ పెచ్చరిల్లుతున్న సమయంలో భారత్‌కు పెద్ద ఊరట లభించింది. భారత్ పతాకంతో ఉన్న నౌకలను హార్మూజ్ జలసంధిని దాటేందుకు ఇరాన్ అనుమతించింది. భారత్, ఇరాన్ విదేశాంగ మంత్రులు జైశంకర్, అబ్బాస్ అరాగ్చీ ఫోన్లో మాట్లాడిన అనంతరం మన దేశానికి ఈ ఉపశమనం దక్కింది. పుష్పక్, పరిమళ్ అనే రెండు భారతీయ నౌకలు క్షేమంగా హార్మూజ్ జలసంధిని దాటాయి. ఇంకా ఇలాంటి ప్రయత్నాలు ఉండనున్నాయి. ఇది ఓ రకంగా మనం అనుసరిస్తున్న విదేశాంగ విధాన విజయానికి సూచిక.

## కూలిన అమెరికా రీఫ్యూయలింగ్ విమానం

**- ఇరాక్‌లో కూలినట్లు ప్రకటించిన అమెరికా**


**- తామే కూల్చామన్న ఇరాక్ రెబల్స్..తోసిపుచ్చిన అగ్రరాజ్యం**



**వాషింగ్టన్,మార్చి13( వెలుతురు):**
అమెరికా వాయుసేనకు చెందిన రీఫ్యూయలింగ్ విమానం కేసీ-135 ట్యాంకర్ ఉత్తర ఇరాక్‌లో గురువారం కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదంలో ఎంతమంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారో అమెరికా అధికారులు ప్రకటించలేదు. సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై అమెరికా సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. రెండు సైనిక ట్యాంకర్ విమానాలు ల్యాండ్ అవుతుండగా ఈ ఘటన జరిగినట్లు వెల్లడించింది. రెండో విమానం సురక్షితంగా దిగినట్లు పేర్కొంది. మరోవైపు ఇరాక్‌కు చెందిన ఇస్లామిక్ రెసిస్టెన్స్ రెబల్ గ్రూప్ తామే అమెరికా విమానాన్ని కూల్చేసినట్లు ప్రకటించింది. ఈ గ్రూప్ ఇరాన్‌కు అనుకూలంగా పనిచేస్తోంది. ఆ సంస్థ అధికారిక టెలిగ్రామ్ ఛానెల్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. అయితే ఈ ప్రకటనను అమెరికా సెంట్రల్ కమాండ్ తోసిపుచ్చింది. శత్రువుల దాడి లేదా ఫ్రెండ్లీ ఫైర్‌లో ఇది కూలిపోలేదని వెల్లడించింది. ఈ ఘటనలో ఆరుగురు సిబ్బంది చనిపోయినట్లు ఇరాన్ మీడియా చెబుతోంది. కేసీ-135 స్ట్రాటోట్యాంకర్‌లో కనీసం ముగ్గురు సిబ్బంది ఉండాల్సి ఉంటుంది. వీరిలో పైలట్, కోపైలట్, ఆపరేటర్ ఉంటారు. వీరితోపాటు నేవిగేటర్, మిషన్ ఆధారంగా అదనపు సిబ్బందిని తరలిస్తుంటారు. ఇరాన్ యుద్ధంలో తీవ్రమైన పనిఒత్తిడి ఉన్న కార్యక్రమం విమానాలకు గాల్లో ఇంధనం నింపడమే. వందల సంఖ్యలో అమెరికా, ఇజ్రాయెల్ విమానాలు దాడులకు వెళుతుండటంతో ట్యాంకర్ విమానాల అవసరాలు గణనీయంగా పెరిగాయి.

## కూకట్‌పల్లిలో వ్యభిచార ముఠా ఆటకట్టు

**- దాడిచేసి పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు**



**హైదరాబాద్,మార్చి7( వెలుతురు):**
కూకట్‌పల్లిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను శనివారం సైబరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. వ్యభిచార ముఠా నిర్వహిస్తున్న ఇద్దరితో పాటు మరో అయిదు మంది కస్టమర్లను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ముఠాకు చెందిన మరో ఇద్దరు మహిళలను రెస్క్యూ చేసినట్లు చెప్పారు. ఓ సమాచారం ఆధారంగా సైబరాబాద్‌కు చెందిన ఏహెచ్‌టీయూ బృందం రెయిడ్ నిర్వహించింది. సుమిత్రానగర్‌లో ఉన్న ఇండ్లపై దాడి నిర్వహించారు. రాకెట్ నడుపుతున్న వారితో పాటు కస్టమర్లను అదుపులోకి తీసుకున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కస్టమర్లను ఆకట్టుకుంటున్నట్లు గుర్తించారు. వారి నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూల్ చేస్తున్నట్లు తేల్చారు. భారీ మొత్తంలో డబ్బు వసూల్ చేసినా.. బాధితులకు మాత్రం తక్కువే ఇస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశారు.

# కాంగ్రెస్ గ్యారంటీల హోరు అమలులో శూన్యం?

*తెలంగాణ రాజకీయాల్లో ఎన్నికల సమయంలో వినిపించే మాటలు, ఆ తర్వాత కనిపించే పాలన మధ్య ఉన్న అంతరం ఇప్పుడు మరోసారి చర్చకు వస్తోంది. ఎన్నికల ముందు వేదికలపై వినిపించే మాటలు ప్రజల్లో ఆశలు నింపుతాయి. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత అదే మాటలు అమలులో కనిపించకపోతే ప్రజల్లో నిరాశ పెరుగుతుంది. తెలంగాణలో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలు కూడా అదే ప్రశ్నను ముందుకు తెచ్చాయి.*



**మన్నారం నాగరాజు**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

“మాట తప్పని, మడవతిప్పని నాయకుడిని నేను” అని ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్నికల సమయంలో పెద్ద హామీలు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో కూడా ఇదే ప్రధాన నినాదంగా వినిపించింది. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని, తెలంగాణలో కొత్త పాలన తీసుకువస్తామని చెప్పారు.

అదే సమయంలో “ఆరు గ్యారంటీలు” పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలు తెలంగాణ ఎన్నికల రాజకీయాలను పూర్తిగా మార్చేశాయి. ఈ గ్యారంటీలతో పాటు వివిధ వర్గాలకు అనేక వాగ్దానాలు చేశారు. రైతులకు భరోసా, మహిళలకు ఆర్థిక సహాయం, నిరుద్యోగులకు భృతి, వృద్ధులకు పెన్షన్లు, విద్యార్థులకు సౌకర్యాలు,ఇలా సమాజంలోని ప్రతి వర్గానికి ఆశలు చూపించారు.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ జాతీయ నాయకులు కూడా తెలంగాణకు వచ్చి భారీ సభలు నిర్వహించారు. సోనియా గాంధీ , రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, భట్టి విక్రమార్క, వంటి నాయకులు వేదికలపై మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు హామీలు ఇచ్చారు. ముఖ్యంగా కామారెడ్డి డిక్లరేషన్, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించడం కూడా పెద్ద రాజకీయ చర్చగా మారింది. ఆ సమయంలో తెలంగాణలో ఒక పెద్ద ఆశాభావం కనిపించింది. ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాల వర్షం కురుస్తుందని ప్రచారం జరిగింది. గ్రామాల్లో, పట్టణాల్లో కాంగ్రెస్ నాయకులు “మా ప్రభుత్వం వస్తే మీ సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయి” అని చెప్పారు.

ఎన్నికలు ముగిశాయి. ప్రజలు తమ తీర్పు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తున్న ప్రశ్న మాత్రం ఒకటేఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎక్కడ?

రైతుల విషయంలో కాంగ్రెస్ పార్టీ భారీ హామీలు ఇచ్చింది. రైతులకు పూర్తి భరోసా కల్పిస్తామని చెప్పారు. కానీ రైతు సమస్యలు ఇప్పటికీ అలాగే ఉన్నాయని రైతు సంఘాలు చెబుతున్నాయి. పంటలకు సరైన ధరలు, వ్యవసాయానికి మద్దతు, ఇన్‌పుట్ ఖర్చుల సమస్యలుఇవన్నీ ఇంకా పరిష్కారం కాలేదని రైతులు చెబుతున్నారు.

నిరుద్యోగుల విషయంలో కూడా కాంగ్రెస్ పెద్ద హామీలు ఇచ్చింది. నిరుద్యోగులకు భృతి ఇస్తామని, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పారు. కానీ యువత ఇప్పటికీ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోంది. జాబ్ క్యాలెండర్ ఎక్కడ అని ప్రశ్నిస్తోంది.

మహిళల విషయంలో కూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పెద్ద వాగ్దానాలు చేసింది. ప్రతి మహిళకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని ప్రకటించారు. ఇది గ్రామాల్లో మహిళల్లో పెద్ద ఆశలను కలిగించింది. కానీ ఇప్పుడు ఆ హామీ అమలుపై స్పష్టత లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

అదే విధంగా పెళ్లి సమయంలో తులం బంగారం ఇస్తామని కూడా చెప్పారు. ఎన్నికల సమయంలో ఈ హామీ కూడా విస్తృతంగా ప్రచారం అయింది. కానీ ఇప్పుడు ప్రజలు అడుగుతున్న ప్రశ్నఆ తులం బంగారం ఎక్కడ?

వృద్ధులకు నెలకు 4000 రూపాయల పెన్షన్ ఇస్తామని కూడా కాంగ్రెస్ ప్రకటించింది. కానీ అనేక ప్రాంతాల్లో వృద్ధులు ఇప్పటికీ ఆ పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఎందుకు అమలు కాలేదని వారు ప్రశ్నిస్తున్నారు.విద్యార్థుల విషయంలో కూడా కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బలోపేతం చేస్తామని చెప్పారు. విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని కూడా ప్రచారం చేశారు. కానీ ఈ హామీలు కూడా ఇప్పటికీ అమలు దశకు రాలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కూడా తమ సమస్యలను ప్రస్తావిస్తున్నారు. జీతాల సమస్యలు, ఉద్యోగ భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తున్నారు.

పోడు భూముల సమస్య కూడా తెలంగాణలో చాలా కాలంగా ఉంది. ఈ సమస్యను పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో చెప్పారు. కానీ ఇప్పటికీ అనేక గిరిజన కుటుంబాలు తమ భూముల కోసం పోరాడుతున్నాయి.

ఈ పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు ఇప్పుడు ఒక ముఖ్యమైన ప్రశ్న అడుగుతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కేవలం ప్రచారమేనా? లేక నిజంగా అమలు చేయాలనే ఉద్దేశం ఉందా లేదా అనేది ప్రజలు అడుగుతున్నారు.

ప్రజాస్వామ్యంలో ఎన్నికల హామీలు కేవలం మాటలు కాదు. అవి ప్రజలతో రాజకీయ పార్టీల మధ్య ఒక ఒప్పందం. ప్రజలు ఓటు వేస్తారు. ప్రతిఫలంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ఇదే ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క అసలు భావం. తెలంగాణ ప్రజలు కూడా అదే ఆశతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసారు. ఇప్పుడు వారు చూస్తున్నది ఒక్కటేమాటలకన్నా పనులు కనిపించాలి.

రాజకీయాల్లో మాటలకు విలువ ఉండాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాకపోతే ప్రజల్లో విశ్వాసం తగ్గిపోతుంది. ప్రజలు రాజకీయ నాయకులపై నమ్మకం కోల్పోతారు.

తెలంగాణ రాజకీయాల్లో కూడా ఇదే ప్రశ్న ఇప్పుడు ముందుకు వస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలు నిజంగా అమలు అవుతాయా? లేక అవి కేవలం ఎన్నికల ప్రచారానికి మాత్రమే పరిమితం అవుతాయా?

ప్రజాస్వామ్యంలో చివరి తీర్పు ఎప్పుడూ ప్రజలదే. ప్రజలు ఒకసారి మోసపోతే మరోసారి అదే తప్పు చేయరు. అందుకే ఇప్పుడు తెలంగాణ ప్రజలు హామీలను కాదుఅమలును చూస్తున్నారు.

మాట ఇచ్చిన నాయకులు ఇప్పుడు ఆ మాటను నిలబెట్టుకుంటారా? లేక మాటలు గాలిలో కలిసిపోతాయా? అనే ప్రశ్నకు సమాధానం రాబోయే ఎన్నికలలో రోజుల్లో తెలుస్తుంది అనేది నగ్నసత్యం.


## మూసీ ప్రక్షాళనకు ముందే పేదలను ఖాళీ చేయిస్తారా

**- మూసీ పేరిట రేవంత్ లూటిఫికేషన్‌కు వ్యతిరేకం**

**- సింఎం రేవంత్‌కు హరీష్ రావు ప్రశ్నలు**

**హైదరాబాద్,మార్చి13( వెలుతురు):**
బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు మూసి బ్యూటిఫికేషన్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 8 సూటి ప్రశ్నలు సంధించారు. వీటికి సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి మూసి బ్యూటిఫికేషన్‌పై ప్రెజంటేషన్ ఇస్తున్న సందర్భంగా మొదట తన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలన్నారు. మూసీ పునరుజ్జీవనానికి బీఆర్ఎస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, మూసీ పేరిట రేవంతు చేస్తున్న లూటిఫికేషన్ కు మాత్రమే వ్యతిరేకమని ,సుందరీకరణ పేరిట వేలాది మందిని నిరాశ్రయులుగా చేస్తుండటానికి వ్యతిరేకమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో మొదట మూసీ బ్యూటీఫికేషన్ కు శ్రీకారం చుట్టామని, రూ. 4వేల కోట్లతో 32 ఎస్టీపీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, గోదావరి నీళ్లను తెచ్చి మూసీలో పోసీ శుద్ధి చేయాలనీ ప్రణాళికలు వేశామని వెల్లడించారు. ఇవాళ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు చూస్తే తుగ్లన్ పాలన గుర్తుకు వస్తున్నదని ఆరోపించారు. కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి పథంలో నడిపిస్తే.. రేవంతు తన తుగ్లక్ పాలనతో అధోగతి పాలు చేస్తున్నడని దుయ్యబట్టారు. . ఒకసారి మూసీ సుందరీకరణ అంటడు, మరోసారి మూసీ ప్రక్షాళన అంటడు, ఇంకోసారి మూసీ పునరుజ్జీవం అంటడు. పూటకో పేరు మార్చుతూ, రోజుకో చోట ప్రజల ఇండ్లు కూల్చే హక్కు మీకు ఎవరు ఇచ్చారని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన మీద చిత్తశుద్ధి ఉన్న వారెవరు మొదలు మొదలే పేదల ఇండ్ల మీద పడరు . వికారాబాద్ నుంచి ఇక్కడి వరకు మురుగు నీటిని ఆపకుండా ప్రక్షాళన ఎలా చేస్తవు ? అంటూ నిలదీశారు. ఖజానా ఖాళీ అంటూనే, లక్షా 50వేల కోట్లకు టెండర్ పెట్టాడని విమర్శించారు. మూసీని బాగు చేయలనే చిత్తశుద్ధి ఉంటే మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి అభిప్రాయాలు తీసుకోవాలని, ÷వ్ స్టార్ హోటల్లలో, నీ జూబ్లీ హిల్స్ ప్యాలెస్ లో ఏసీల్లో కూర్చొని కాగితాలు తిరగేస్తే ఏం ప్రయోజనమని ప్రశ్నించారు. ఎలాంటి డీపీఆర్ , ప్రణాళిక లేకుండా మూసీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న నివాసాలను కూల్చుతూ, భయభ్రాంతులకు గురి చేయడం దారుణమని అన్నారు.


## జన్వాడ గ్రామంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసిన అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుభాష్



**శంకర్ పల్లి వెలుతురు మార్చి 13 :** రంగారెడ్డి జిల్లా పరిధిలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పురోగతిని ఈరోజు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుభాష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జన్వాడ గ్రామంలో జరుగుతున్న టీకాల కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. గ్రామంలోని పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ టీకాలను వేయడం ఎంతో ముఖ్యమని డాక్టర్ సుభాష్ తెలిపారు. పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థిక స్థితికి ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రతి పశువుకు తప్పకుండా టీకా వేయాలని రైతులకు సూచించారు. టీకాల కార్యక్రమం సమర్థవంతంగా జరుగుతున్న విధానాన్ని ఆయన పరిశీలించి, పశువైద్య సిబ్బంది పనితీరును అభినందించారు. అలాగే గ్రామంలోని పశుపోషకులకు గాలికుంటు వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్య అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు మరియు పశుపోషకులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ టీకాల కార్యక్రమం ద్వారా పశువులలో వ్యాధులను నివారించి రైతులకు ఆర్థిక నష్టం తగ్గించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. గ్రామంలోని ప్రతి పశువుకు టీకాలు వేయించేలా రైతులు సహకరించాలని అధికారులు కోరారు.

## ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు గుండెపోటుతో మృతి

**- తీవ్ర సంతాపం తెలిపిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు**




**ఇబ్రహీంపట్నం వెలుతురు మార్చి 13:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు (83) ఇబ్రహీంపట్నంతన నివాసంలో ఉదయంనిద్రలో నుండి లేచిన ఆయన మొఖం కడుక్కున్న పిదపనలతగా ఉందని మళ్లీ పడుకుని గుండెపోటుతో నిద్రలోనే కన్నుమూ శారు గత జూలై నెలలో ఆయనభార్య ముత్యాలమ్మ మరణించారు1989 నుండి1999 వరకు సిపియం పార్టీ నుండి దశాబ్దకాలంపాటు ఇబ్రహీంపట్నంఎమ్మెల్యేగా ఆయన ప్రజలకు సేవలందించారు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆయన చిన్న కుమారుడు కొండిగారి త్రిలోక్ కుమా ర్ ఇబ్రహీంపట్నంమున్సిపల్ కౌన్సిలర్ గా బిఆర్ఎస్ పార్టీ నుండి విజయంసాదించారు. మంచా ల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన ఆయన కుమారులు కిరణ్ త్రిలోక్ కుటుంబాలతో కలిసి ఆయన ఇబ్రహీంపట్నం బృందావన్ కాలనీలో నివసిస్తున్నారు ముగ్గురు కుమారులలో పెద్ద కు మారుడు అరుణ్ కుమార్ అనారోగ్యంతో కొంతకాలంక్రితంమృతిచెందారు నిజాయితీకి నిలువు టద్దంలా ప్రజలకు నిస్వార్థ సేవలందించిన కొండిగారి రాములు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా నిధులను విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలి

**- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బకున చంద్ర కాంత్**



**మంచాల వెలుతురు మార్చి 13:** మంచాల మండలం కేంద్రంలో బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బకున చంద్రకాంత్ మాట్లాడుతూ యాసంగి పంట సీజన్ ముగియడానికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నప్ప టికీ రైతు భరోసా నిధులను ఇప్పటికీ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్రనిరాశ కు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతులకు సంవత్సరానికి మూడుపంటలకు రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చా రని ఆయన గుర్తుచేశారు అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు రెండు సంవత్సరాల కాలంలో కేవలం ఒక్కసారి మాత్రమే రైతులకు ఆర్థిక సాయం విడుదల చేయడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపుతున్నట్లు ఉందని ఆయన ఆరోపించారు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కెసిఆర్ గారు రైతుల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుని రైతు బంధు పథకాన్ని సమయానికి అ మలు చేసి తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపారని ఆయన తెలిపారు కెసిఆర్ గారు రైతు లు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసే సమయంలోనే నిధులు అందేలా చేసి వ్యవసాయాన్ని బలోపేతం చేసిన విషయం ఇప్పటికీ రైతులు గుర్తు చేసుకుంటున్నారని అన్నారుఈనేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు వ్యవసాయశాఖ మంత్రి వెంటనే స్పందించి రైతు భ రోసా నిధులను తక్షణమే విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో బండ లేమూర్ గ్రామం అభివృద్ధి దూసుకెళ్తుంది

**- అడగగానే తాజాగా బండ లేమూర్ గ్రామ అభివృద్ధికి 25లక్షలు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు**

**- బండా లేమూర్ మాజీ సర్పంచ్ పాతులోత్ మంగ శ్రీనివాస్ నాయక్**



**మంచాల వెలుతురు మార్చి 13:** మంచాల మండలం బండ లేమూర్ గ్రామంలో మాజీసర్పంచ్ పాత్ లోతు శ్రీనివాస్ నాయక్ మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గ్రామాలు పూర్తిస్థా యిలో అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి సహకారంతో బండలేమూర్ గ్రామం అభివృద్ధిలో దూసుకెళ్తుంది అని అన్నారు ఇప్పటికే ఎన్నోనిధులు మంజూరు చేసి బండలేమూర్ గ్రామానికి సహకారం చేసిన గొప్ప ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు తాజాగా అడగగానే వెంటనే స్పందించి బండలే మూర్ గ్రామ మౌలికవసతుల అభివృద్ధి కోసం25లక్షల రూపాయలు మంజూరు చేయించాడు అన్నారు ఆరుట్ల గ్రామం నుండి బండలేమూర్ వరకు బీటీ రోడ్డు మరమ్మత్తుల కోసం ఇప్పటికే నిధులు మంజూరు చేయించారు అని గుర్తు చేశారు అడగగానే బండలేమూర్ గ్రామానికి నిధులు మంజూరు చేయించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు బండలే మూర్ గ్రామఅభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లి గ్రామాన్నిఅభివృద్ధి చేసుకుందాం అని గ్రామ ప్రజాప్రతి నిధులకు వివిధ పార్టీల నాయకులకు ఈ సందర్భంగా గుర్తు చేశారు

## శంకర్పల్లిలో మెగా హెల్త్ క్యాంప్‌పై డీఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

**- ప్రజలు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి**







**శంకర్పల్లి వెలుతురు మార్చి 13 :** రంగారెడ్డి జిల్లాలోని శంకర్పల్లి మండలంలో నిర్వహిస్తున్న మెగా హెల్త్ క్యాంప్‌ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ) లలితా దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్యాంప్‌లో జరుగుతున్న వైద్య సేవలు, పరీక్షలు మరియు రికార్డు నిర్వహణను పరిశీలించి వైద్య సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పలన ప్రతి ప్రణాళిక"లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో శానిటేషన్ డ్రైవ్‌లు మరియు పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ నెల 31వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఆరుగురు స్పెషలిస్ట్ వైద్యులచే మొత్తం 34 ఆరోగ్య కేంద్రాల్లో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపుల్లో ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు మరియు వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. అలాగే హెల్త్ క్యాంపులకు సంబంధించిన అన్ని వివరాలను "ఆరోగ్య మహిళా యాప్"లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. క్యాంపుల్లో నిర్వహించిన పరీక్షలకు సంబంధించిన నమూనాలను వనస్థలిపురంలోని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి మరింత పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. 14 నుండి 17 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వ్యాక్సిన్ ద్వారా భవిష్యత్తులో వచ్చే ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని, బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఏప్రిల్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు 30 సంవత్సరాల పైబడిన పురుషులు మరియు మహిళలకు బీపీ, షుగర్ మరియు క్యాన్సర్ సంబంధిత పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో క్యాన్సర్ అనుమానితులు గుర్తించబడితే వారిని వనస్థలిపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కీమోథెరపీ చికిత్స అందించనున్నట్లు చెప్పారు. తదుపరి దశలో హోమ్ కేర్ విజిట్స్ ద్వారా టిబి, హెచ్‌ఐవి తదితర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌ఓ తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ఆరోగ్య శిబిరాలను ప్రజలు పూర్తిగా వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డీఎంహెచ్‌ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి మున్సిపాలిటీలో 1892.98 లక్షల బడ్జెట్‌కు కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం

**- రీసైకిల్ ప్లాస్టిక్ వస్తువులపై ప్రజలకు అవగాహన**








**శంకర్‌పల్లి, వెలుతురు మార్చి 13 :** శంకర్‌పల్లి పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11:00 గంటలకు చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 20262027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్ మరియు 20252026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరణ అంచనా బడ్జెట్‌ను కౌన్సిల్ ముందు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమానికి గౌరవ శాసనసభ్యులు కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 202627 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 1892.98 లక్షల అంచనా బడ్జెట్‌ను తయారు చేసి కౌన్సిల్ ముందు ప్రవేశపెట్టగా, సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళిక ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వాడిన ప్లాస్టిక్‌ను రీసైకిల్ చేసి తయారు చేసిన వివిధ వస్తువులతో మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి జూలకంటి శ్వేత, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ ఏ. యోగేష్, మున్సిపల్ మేనేజర్ శ్రీ వి. అంజన్ కుమార్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ డైరీ ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద




**కుత్బుల్లాపూర్ మార్చి 13 (వెలుతురు ప్రతినిధి):** టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజక స్థాయి కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించి అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం జనం సమస్యలు సామాజిక సమస్య ఆర్థిక సమస్యలపైన వార్తలు రాసే జర్నలిస్టులు డైరీని తీసుకువచ్చి మరింత వన్నె తెచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఉండు మీ సమస్యల్లో భాగమైతానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు అందించింది నేటి ప్రభుత్వం జర్నలిస్టులను పట్టించుకోవడంలేదని తెలిపారు. అసెంబ్లీలో వీటిపై చర్చిస్తానన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ ప్రోత్సాహం లేదు. కేంద్ర ప్రభుత్వ సంస్థ భారత న్యూస్ పేపర్స్ రిజిస్ట్రార్(=చీ×)/ భారత ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్(ూ=+×) అనుమతి పొంది, కొన్నేళ్లుగా అష్ట కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు పడుతూ ఎంతోమంది సీనియర్ జర్నలిస్టులు నడుపుతున్న అన్ని తరహా పత్రికలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకుండా, ఎంపానల్మెంట్ చేయకుండా, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణచివేస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన ఈ స్థానిక పత్రికల జర్నలిస్టుల పట్ల పాలకుల వివక్ష పోవాలి. తక్షణమే అన్ని పత్రికలను గుర్తించాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, జాతీయ కౌన్సిల్ సభ్యులు దామెర జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమిని నాగరాజు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు, పి.శంకర్, టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ స్థాయి వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, ప్రధాన కార్యదర్శి అంగూరు గోవిందరావు, ప్రచార కార్యదర్శి సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షులు మంజుల రెడ్డి, ఎం.సుస్మిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ డిసిపి చేతులు మీదుగా టీడబ్ల్యూజెఎఫ్ డైరీ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ మార్చి 13 (వెలుతురు ప్రతినిధి):** బాలనగర్ డిసిపి రితిరాజ్ చేతుల మీదుగా టీడబ్ల్యూజెఎఫ్ డైరీ ఆవిష్కరించారు. శుక్రవారం బాలనగర్ డిసిపి కార్యాలయంలో డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని స్థానిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మీరందరూ సమాజ మార్పు కోసం వార్తలు రాయాలి. ప్రజలతో సంబంధాలు కొనసాగే విధంగా సమస్యలు మిళితమై ఉండే నికార్సైన వార్తలు రాయాలని సూచించారు. ఈకార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, జాతీయ కౌన్సిల్ సభ్యులు దామెర జగదీశ్వర్ గుప్తా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమినీ నాగరాజుగౌడ్, టిడబ్ల్యూ జేఎఫ్ కుత్బుల్లాపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్ ప్రధాన కార్యదర్శి అంగూర్ గోవిందరావు, ఉపాధ్యక్షురాలు మంజులా రెడ్డి, సుస్మిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వికసిత్ భారత్ అభివృద్ధిలో మహిళలపాత్ర ఎంతో ముఖ్యం

**- తపస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య**



**ఇబ్రహీంపట్నం వెలుతురు మార్చి 13:** ఇబ్రహీంపట్నం తపస్ రంగారెడ్డి జిల్లాశాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో జడ్ పిహెచ్ ఎస్ ఎల్ బినగర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది తపస్ రంగారెడ్డి జిల్లా మహిళ కన్వీనర్ వనం సుమ రంజిత అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమనికి ముఖ్య అతిథులు గా శ్రీమతి నీతుబెన్ టీఎస్ జి ఎల్ ఐ జాయింట్ డైరెక్టర్ గారు మాట్లాడుతూ మహిళలు ఒకవైపు కుటుంబ భాద్యతలు నిర్వహిస్తూనే తమ ఉద్యోగ భాద్యతలు కూడ ఉన్నతంగా నిర్వహించాలని, మన కీర్తి ప్రతిష్టలు పెంచుకొనేలా మన పనితీరు ఉండాలని, మహిళ టీచర్లు మాతృ హృదయంతో భోదించాలని అన్నారు, శ్రీమతి సునీత టీఎస్ జిఎల్ఐ అడిషనల్ డైరెక్టర్ గారు మాట్లాడుతూ మన పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాలు మరియు విలువలను నేర్పించే భాద్యత మహిళ లదే అని పేర్కొన్నారుతపస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య గారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి, సమాజంలో విలువలు పెంచడం తో పాటు 2047 వికసిత్ భారత్ అభివృ ద్ధిలో మహిళ టీచర్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారుఈ కార్యక్రమంలో తపస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశి రావు, రాష్ట్ర భాద్యులు శ్రీహరి కృష్ణ, శ్రీనివాస్ రె డ్డియుగంధర్ రెడ్డి మహేష్ కుమార్ లలిత తపస్ మహిళ విభాగంభాద్యులు సుజాత భాగ్యమ్మ, నందిత, జ్యోతి, బిందు, స్వాతి, మౌనిక, గౌరీ, సుమలతలతోపాటు ఈ కార్యక్రమంలో దాదాపు 70 మంది మహిళ టీచర్ లు మరియు దాదాపు 50 మంది తపస్ రాష్ట్రజిల్లా మండలమరియు ప్రాథమిక సభ్యులుతదితరులు పాల్గొన్నారు

## విద్యార్థిని అదృశ్యం



**కుత్బుల్లాపూర్ మార్చి 13 (వెలుతురు ప్రతినిధి):** విద్యార్థిని అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, సూరారం కాలనీ, దయానంద్ నగర్ కు, చెందిన విద్యార్థిని, పేరు: ప్రీతికుమారి, వయస్సు 19 సంవత్సరాలు, తండ్రి పేరు: అభయ స్వామి, గత నాలుగు రోజులగా కనబడటం లేదు, బంధువులు స్నేహితుల వద్ద వెతికిన ఫలితం లేకపోవడంతో ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఎవరైనా ఈఫోటోలో ఉన్న అమ్మాయిని గుర్తుపడితే, సూరారం పోలీస్ వారికి తెల్పగలరు, ఫోన్:8712663299 - 9160374060

## ముస్లిం సోదరులకు ఈద్ కా తోఫా కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ మార్చి 13(వెలుతురు ప్రతినిధి):** రంజాన్ పండుగ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఈద్ కా తోఫా" (రంజాన్ కానుక) పథకం పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మరియు బహదూర్ పల్లి మసీదులల్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై మసీదుల ద్వారా అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఈద్ కా తోఫాలు (దుస్తులు మరియు ఇతర నిత్యావసర వస్తువులు) పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, రంజాన్ పండుగ సోదరభావం, సహనం మరియు సేవా భావానికి ప్రతీక ,పేద మరియు అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం వారికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ కోప్షన్ సభ్యులు షైక్ ఇబ్రహీం, పూర్ణచందర్ రావు, జయభేరి గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్, కుంట శ్రీనివాస్, మజీద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్, సభ్యులు షైక్ ఖాదీర్, సలీం, మైబలి, జహంగీర్, దస్తగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశలన్నీ మీ పైనే... యాదగిరిగుట్ట అభివృద్ధి మీ చేతుల్లోనే...

**- మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జ శ్రీనివాస్**



**యాదగిరిగుట్ట, వెలుతురు ( మార్చి 13 )** ప్రజల ఆశలన్నీ నూతన పాలకవర్గం పైనే ఉన్నాయని, యాదగిరిగుట్ట మున్సిపాలిటీనీ నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో విజయవంతంగా అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తున్నామని మాజీ యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన యాదగిరిగుట్టలో విలేకరులతో మాట్లాడారు. యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ , కౌన్సిలర్లకు శుభాభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు . మొదటి సాధారణ మున్సిపల్ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన మున్సిపాలిటీ పాలక వర్గానికి అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతుందని, స్థానికంగా ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో ఆలేరు నియోజకవర్గం ప్రగతి పదంలో దూసుకు వెళుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనతో ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో యాదగిరిగుట్టను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు మున్సిపల్ పాలకవర్గం కృషి చేయాలని కోరుతున్నామని అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను అంచలంచలుగా పరిష్కరించేందుకు పాలకవర్గం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. యాదగిరిగుట్ట ప్రజలు , ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కృషి చేయాల్సిన బాధ్యత నూతన పాలకవర్గంపై ఉందని అన్నారు. యాదగిరిగుట్ట అభివృద్ధి అంతా ఇక మీ చేతుల్లోనే ఉందని మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాల్సిన గురుతరమైన బాధ్యత నూతన పాలకవర్గం పైనే ఉందని ఆయన అన్నారు. ఏప్పుడు ఎక్కడ ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్, పాలకవర్గం సభ్యులు

**- గ్రామపంచాయతీ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 13:** పట్టణ కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన పారిశుద్ధ కార్మికుడు గాదే నరసింహ కుటుంబానికి సర్పంచ్ గరిక సత్యనారాయణ గ్రామపంచాయతీ నిధుల నుండి 33వేలు ఆర్థిక సహాయని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలో పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన నరసింహ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోటే రమేష్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, వార్డు సభ్యులు, నాయకులు ఎండి అక్రమ్, జాడ సంతోష్, కొమ్ము శేఖర్, మోటె మహేష్, కొమ్ము రామస్వామి, అన్వర్, నకరకంటి సుదర్శన్, గొరిగే శేఖర్, బండ లింగస్వామి, రాపోలు ఉపేందర్, ఊట్కూరు శీను, గ్రామపంచాయతీ సిబ్బంది రాజ్ కుమార్, నకిరేకంటి రాము, గాదె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిరిపురం పద్మశాలి సంఘం 74వ వార్షికోత్సవం



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 13:** మండలంలోని సిరిపురం గ్రామ చేనేత సహకార సంఘంలో 74వ వార్షిక,80వ సాధారణ మహాసభను సంఘ ఇంచార్జి అప్పం రామేశ్వరం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో ముందుగా సంఘ భవనం దగ్గర పద్మశాలి చేనేత పతాకావిష్కరణ చేసి సమావేశాన్ని ప్రారంభించారు.అనంతరం అప్పం రామేశ్వరం మాట్లాడుతూ ఈ సమావేశంలో చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ మార్పు చేయాలని,అర్హులందరికీ నూతన జియో ట్యాగులు వేయాలని,చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని సమావేశం తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పున్న రామలింగం పాల్గొనగా గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి,రాపోలు నిర్మల నరసింహ,రాపోలు వీరమోహన్, మాజీ ఎంపిటిసి బడుగు రమేష్, పున్న వెంకటేశం,ఉప సర్పంచ్ మూడుదుడ్ల అనూష,రాపోలు నరసయ్య,పాలకవర్గ సభ్యులు రాపోలు లక్ష్మమ్మ,జెల్లా లక్ష్మీనారాయణ,ఏలే నరసింహ, గుండు రాజు,రాపోలు పాపయ్య, రాపోలు రమేష్,సంగిశెట్టి వెంకటమ్మ,అప్పం గోయల్,పున్నా శ్రీనివాస్,సంఘ పారిశ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రెంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బత్తిని రాజు ఆర్థిక సహకారం

**- పదవ తరగతి విద్యార్థినిలకు ఎగ్జామ్ పాడ్స్, పెన్స్ పంపిణీ**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 13:** ప్రభుత్వ బాలికల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినిలకు పరీక్షల సందర్భంగా ఎగ్జామ్ పాడ్స్, పెన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్ట్రెంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బత్తిని రాజు ఆర్థిక సహకారంతో నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ఎం & ఎంఈఓ జ్యోతి మేడం మాట్లాడుతూ విద్యార్థినులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. స్ట్రెంత్ ఫౌండేషన్ ఫౌండర్ & చైర్మన్ ఎర్ర నరేష్ మాట్లాడుతూ విద్యార్థినులు కష్టపడి చదివి జ్ఞానం సంపాదించుకోవాలని, విద్యే మనిషికి నిజమైన సంపద అని అన్నారు. పరీక్షలను ధైర్యంగా రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు బత్తిని రాజు, ఆవుల సాయి,ఆవుల మత్స్యగిరి, అధ్యాపక బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవ్వకుండా బోర్డు పరీక్షలు వ్రాయాలి

**- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ ఎస్ఎఫ్ఐ**

**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 13:**




మండల కమిటీ ఆధ్వర్యంలో గత ఆదివారం రోజున పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా టాలెంట్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి కార్యక్రమం రామన్నపేట మండల కేంద్రం లోని కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ స్కూల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ పాల్గొని సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా ఎలాంటి భయాందోలనకు గురి అవ్వకుండా ఒత్తిడి లేకుండా ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని పరీక్షల సమయంలో సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని మొబైల్ ఫోన్స్ వాడొద్దని సరైన సమయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పరీక్షలు రాసి వారికి, వారి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఈ జిల్లాలో రామన్నపేట మండలం మొదటి స్థానంలో వచ్చే విధంగా విద్యార్థులు మంచి ప్రయత్నం చేయాలన్నారు మండల స్థాయిలో మొదటి బహుమతి కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ సుంచు ప్రణతి ద్వితీయ బహుమతి వివేకనంద హై స్కూల్ కట్ట హరిణి సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ఎఫ్ఐ నాయకులు బుంగ చంటి, ఎరుముల శంకర్, భుఖ్య సంతోష్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పలివెల ఏవిఏం స్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహణ



**మునుగోడు మార్చి 13 వెలుతురు:** మునుగోడు మండలం పలివెల గ్రామంలోని ఏవిఏం స్కూల్ లో శుక్రవారం రోజున స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వపరిపాలన యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను స్వీకరించి తరగతులను నిర్వహించడం ద్వారా నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు. అలాగే స్వపరిపాలన ద్వారా బాధ్యత, క్రమశిక్షణ, సమన్వయం వంటి విలువలను విద్యార్థులకు తెలియజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడానికి స్వపరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ నాతి సైదులు,లింగస్వామి, శంకర్, రోజా, మాదవి, భార్గవి, లావణ్య, కవిత, శివాని మరియు ఆర్జేడీ గా వరుణ్ తేజ, ఈ ఏం గా శ్రీకృత రెడ్డి, కలెక్టర్ గా అక్షిత, డిప్యూటి కలెక్టర్ సతీవిక, ఆర్ డి ఓ శంకర్ నారాయణ,డి ఈ ఓ కొరుపోలు రెహన్స్ కుమార్,డిప్యుటీ డి ఈ ఓ హర్షిత్,జప్ చైర్ పర్సన్ మని, ఎమ్మెల్యే రూతికేష్, ఏంపిడిఓ ఆశ్వతే, ఎమ్ ఆర్ ఓ షారణ్య,ఏం ఈ ఓ అబిలాష్, హెడమాస్టర్ భవ్య శ్రీ, నక్షత్ర తదితరులు పాల్గొన్నారు...

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి చేనేత కార్మికుల సమస్యలపై వినతి



**మోత్కూర్, మార్చి 13,(వెలుతురు న్యూస్ ):** శుక్రవారం నాడు తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు చెరుపల్లి సీతారాములు (EI MLC )గారి నాయకత్వాన రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, కార్యదర్శి ముషం నరహరి, ఉపాధ్యక్షులు వర్కాల చంద్ర శేఖర్ గారలతో కూడిన ప్రతినిదివర్గం ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక శాఖామాత్యులు బట్టి విక్రమార్క గారిని సచివాలయంలో కలిసి చేనేతకు రెండు వేల(2,000) కోట్ల రూపాయలు పవర్ లూమ్ కు రెండు వేల కోట్ల (2,000) రూపాయలు చేనేతకు వేరువేరుగా కేటాయించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకంలో కార్మికుడు 1200 అనుబంధ కార్మికుడు 800 రికరింగ్ డిపాజిట్ చేస్తే ప్రభుత్వం 2400 + 1600 డిపాజిట్ చేస్తుంది. చేనేత కార్మికులు బ్యాంకులో రికరింగ్ డిపాజిట్ చేసినా ప్రభుత్వం రెండు నెలలే డిపాజిట్ చేసి గత తొమ్మిది నెలల నుండి డిపాజిట్ చేయలేదు. చేనేత భరోసా పథకం అమలు చేస్తామని ప్రకటించి రెండు సంవత్సరాలు అవుతుంది. ఈ పథకంలో జియో టాగ్ ఉన్న చేనేత కార్మికుడికి నెలకు 2000 రూపాయలు అనుబంధ కార్మికుడికి 500 రూపాయలు చొప్పున ఇద్దరికి వారి వారి బ్యాంకు అకౌంట్ లలో వేయాలి. రెండేండ్లు దాటినా వేయలేదు. నేతన్న భీమా పథకంలో 59 సంవత్సరాల లోపల ఇన్సూరెన్స్ కంపెనీలు ఇవ్వగా 59 సంవత్సరాలు నిండిన వారికి టెస్కో (TGSCO) ద్వారా ఎక్స్ గ్రేషియా ఇస్తున్నారు. నెలలు సంవత్సరం దాటినా మరణించిన చేనేత కార్మికుల కుటుంబాలకు నేటికి ఎక్స్ గ్రేషియా అందలేదు. వీటన్నిటికీ కారణం గత సంవత్సరం బడ్జెట్ లో కేవలం రెండు వందల కోట్ల రూపాయలు కేటాయించడం వలన హ్యాండ్ లూమ్ టెక్స్ టైల్ దగ్గర డబ్బులు లేకపోవడం వలన పథకాలు అమలు జరగడం లేదని 2026-27 రాష్ట్ర బడ్జెట్ లో చేనేతకు రెండు వేల కోట్ల (2,000) రూపాయలు టెక్స్ టైల్ కు కేటాయించి రెండు వేల (2,000) కోట్ల రూపాయలు హ్యాండ్ టెక్స్ టైల్ లో ఉన్న పథకాలు కొనసాగుటకు సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

## మోత్కూర్ 11వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**మోత్కూర్, మార్చి 13,(వెలుతురు న్యూస్ ):** మోత్కూర్ మున్సిపాలిటీ 11వ వార్డులో శుక్రవారం నాడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నరసయ్య పాల్గొని అక్కడికి విచ్చేసిన వార్డు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించి పట్టణ ప్రణాళిక లో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. అనంతరం 11 వార్డు ఆఫీసు ను ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ కారు పోతుల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ వార్డులో పలు సమస్యల పై చర్చించి పారిశుద్ధ్య, నీటి సమస్య, దోమల బెడద,నూతన మోరీల ఏర్పాటు విషయం,జజ రోడ్డు ల నిర్మాణం, విధి లైట్ల ఏర్పాటు, కోతులను నివారించడానికి చేసే విధానం పై వార్డు ప్రజల కు వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ సతీష్, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, 9th వార్డ్ కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్, మేనేజర్ ప్రభాకర్, వార్డు ఆఫీసర్ సంధ్య,జూనియర్ అసిస్టెంట్ యాదయ్య, నరేందర్ ,RP ధనలక్ష్మి,వాటర్ లైన్మెన్ నాగరాజు, సంఘ బంధం మరియు ఆశ వర్కర్ లు అన్ని అనుబంధ సంఘాల వారు పాల్గొన్నారు.కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



**గుండాల మార్చి 13 (వెలుతురు):** గుండాల మండలంలోని మరిపడిగ గ్రామంలో పశు సంవర్ధక పశుగానాభివుది సంస్థ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరము ఏర్పాటు చేయడమైనది పశువులలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాని మండల పశువైద్యాధికారి యాకూబ్ ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పశు సంపద కాపాడుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పశుసంపదను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. 30 పశువులకు పరీక్షలు చేసి 145 టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చొప్పరి సోమయ్య, రెడ్ రాజుల మల్లేశ్,గోపాలమిత్ర సూపర్వైజర్ భానుచందర్, వి ఏ రాజు, గోపాల మిత్రులు గోవింద్, కృష్ణ, నరేష్, శ్రీను ,చంద్రశేఖర్ ,గ్రామ రైతులు పాల్గొన్నారు

## మావోయిస్ట్ అగ్రనేత సంస్మరణ సభ

**- హాజరైన 230 మందికి ఎన్ఐఏ నోటీసులు**

**కరీంనగర్,మార్చి13( వెలుతురు):** ఇటీవల మావోయిస్టు అగ్రనేత రామచంద్రారెడ్డి (వికల్ప్) అంత్యక్రియలు, సంస్మరణ సభకు హాజరైన మాజీ మావోయిస్టులపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ దృష్టి సారించింది. ఈ క్రమంలో సుమారు 230 మందికి నోటీసులు జారీ చేయడం ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల్లో పెద్ద చర్చకు దారితీసింది. గతేడాది అక్టోబరు 18 న హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడలో మావోయిస్టు అగ్రనేతలు రామచంద్రారెడ్డి, కడారి సత్యనారాయణరెడ్డిల జ్ఞాపకార్థం 'నారాయణపూర్ అమరుల సంస్మరణ సభ' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున మాజీ మావోయిస్టులు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. సభలో పాల్గొన్న వారిపై ఎన్ఐఏ ఆకస్మికంగా నోటీసులు జారీ చేసింది. ఈ సభలో పాల్గొన్న కొందరు నాయకులు ప్రభుత్వ వ్యతిరేక, వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా గాదె ఇన్నయ్యలాంటి వారిపై ఇప్పటికే దేశద్రోహం కేసులు నమోదయ్యాయి. నిషేధిత సంస్థలతో సంబంధాలు లేదా ఆ సంస్థల భావజాలాన్ని ప్రచారం చేస్తున్నారా అనే కోణంలో లోతైన విచారణ చేపట్టడానికి ఈ నోటీసులు ఇచ్చారు. జస్టిస్ చంద్రకుమార్, సోనీ సోరి, పినాకపాణి వంటి ప్రముఖులు ఈ సభలో పాల్గొనడం కూడా దర్యాప్తు సంస్థల దృష్టిని ఆకర్షించింది. నోటీసులు అందుకున్నవారిలో మెజారిటీ వ్యక్తులు హుజూరాబాద్, సైదాపూర్, భీమదేవరపల్లి, ముల్కనూరు, కమలాపూర్, ధర్మసాగర్, పరకాల, టేకుమట్ల, వేలేరు ప్రాంతాలకు చెందినవారు ఉన్నారు. దశాబ్దాల క్రితమే జనజీవన స్రవంతిలో కలిసిపోయిన తమకు, ఇప్పుడు పాత సంబంధాల పేరుతో నోటీసులు రావడంపై మాజీ మావోయిస్టులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## కుమ్మరి సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మొల్లమాంబ జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 13:** మండల కేంద్రంలో కుమ్మర సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మొల్లమాంబ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.రామాయణ తొలి తెలుగు అనువాద రచయిత్రి మొల్లమాంబ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేసి,కుమ్మర కుల బాంధవులకు మొల్లమాంబ జయంతి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.మండల అధ్యక్షుడు ఊట్కూరి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ జయంతి కార్యక్రమంలో రాజకీయ విభాగం మండల అధ్యక్షులు ఊట్కూరి నరసింహ పట్టణ అధ్యక్షులు ఊట్కూరి సత్యనారాయణ, ఊట్కూరి కృష్ణ, ఊటుకూరి విజయ్, ఊటుకూరు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురం యం పి పి ఎస్ పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవం వేడుకలు



**గుండాల మార్చి 13.(వెలుతురు):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో యం పి పి ఎస్ పాఠశాలో మరియు అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ స్వపరి పాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు సర్పంచ్ డీఈవో ఎంఈఓలు గా పాత్రలు పోషించి గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ రామ్ నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని పట్టుదలతో పరీక్షలు రాసి అధిక మార్కులు సంపాదించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగం చేయాలని నేను ఆశిస్తున్నాను అని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్ పాల్, అంగన్వాడీ టీచర్లు జీ వాణి, జే నిర్మల, ఆయాలు మంజుల, సుశీల, రేణుక, అటెండర్ చంద్రయ్య, మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి



**గుండాల మార్చి 13.(వెలుతురు):** మండలం కేంద్రంలో స్థానిక విద్యుత్ సబ్ష్టేషన్ వద్ద రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కాళీ శీను ఆధ్వర్యంలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఏఈ నరసింహ కు వినతి పత్రం అందించి మాట్లాడుతూ లోవోల్టేజ్ సమస్య వలన మోటర్లు స్టార్టర్లు కాలిపోవడం జరుగుతుంది ఈ సమస్య రైతులకు చాలా ఇబ్బంది కరం అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తానని మాట ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు ఆ మాటను నెరవేర్చింది లేదు మండలంలో 132 సబ్ స్టేషన్ ను నిర్మించి నాణ్యమైన విద్యుత్తు వోల్టేజ్ సమస్య లేకుండా రైతులకు అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పింగళి విజయభాస్కర్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ వెంపటి సురేష్, ప్రధాన కార్యదర్శి కప్పరి నాగిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు సింగారం సోమరాజు, నాయకులు సాయి,తేజ, కిషోర్, మైపాల్ రెడ్డి, రాజశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందు ఇచ్చిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ మార్చి 13:** ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మజీద్ లో ముస్లిం సోదరులకు గర్ధాస్ విక్రమ్ సర్పంచ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి,వార్డ్ మెంబెర్లు,యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్,ముస్లిం మతపెద్దలు,ముస్లిం సోదరులు, సీనియర్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

వెలుతురు

## తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ మార్చి 13 (వెలుతురు ప్రతినిధి):**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కొంపల్లి సర్కిల్–56 పరిధిలో ఈ రోజు డ్రై ఫ్రైడే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఎన్. కృష్ణా రెడ్డి ఎస్.ఆర్. నాయక్ నగర్ మరియు అపురూప కాలనీ ప్రాంతాలను సందర్శించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల (గాఎ+) సభ్యులు, ఆర్‌పీలు (ౖాం) మరియు స్థానిక ప్రజలతో కలిసి కాలనీలలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టి చెత్తను తొలగించారు. డిప్యూటీ కమిషనర్ ప్రజలకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, చెత్తను తడి మరియు పొడి వ్యర్థాలుగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో ప్రజలు మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతి కోసం కృషి - శ్రీనివాస్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ మార్చి 13 (వెలుతురు ప్రతినిధి):**
మహిళల అభ్యున్నతి కోసం తనవంతు కృషి చేస్తానని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సూరారం డివిజన్ పరిధి విశ్వకర్మ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం కాలనీలో మహిళలు సంస్కృతిక పాటలు, పలు పోటీల కార్యక్రమం నిర్వహించారు. మహిళలు వారి అభ్యున్నతి హక్కుల పరిరక్షణకు కాలనీ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అధ్యక్షులు కే.శ్రీనివాస్ రెడ్డి, కాలనీ టిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.జీవన్ రెడ్డి, కృష్ణమాచారి, ఈ.నరసింహ, మల్లేష్ వాసుగుప్త, ఘని, సందీప్ మరియు మహిళా గ్రూపు అధ్యక్షురాలు లత, కవిత, వీ.లత, రజిత, పొదుపు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బలుసాని వనజకు ఉగాది పురస్కారం



**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:**
తెలుగు భాషా, సాహిత్య సేవలో విశేష కృషి చేస్తున్న ప్రముఖ సాహితీవేత్త శ్రీమతి బలుసాని వనజ గారికి తెలుగు భాష చైతన్య సమితి వారు పరాభవ నామ సంవత్సర ప్రతిష్ఠాత్మక ఉగాది పురస్కారాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ నివాసిగా ఉన్న శ్రీమతి వనజ గారు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ను పూర్తి చేసి ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించి ప్రస్తుతం విశ్రాంతి జీవితం గడుపుతున్నారు. సాహిత్యం, కవిత్వం, వ్యాస రచనలపై ప్రత్యేక ఆసక్తి కలిగిన ఆమె స్వీయ భాణిలో భక్తి గీతాలను రచించి గానం చేయడం (వాగ్గేయకారుడిగా)ద్వారా ఆధ్యాత్మిక సందేశాలను ప్రజలకు చేరవేస్తున్నారు. వివిధ టీవీ ఛానళ్లలో ప్రవచనాలు అందిస్తూ ఆధ్యాత్మిక వేత్తగా గుర్తింపు పొందారు. "ఝఋఝయిఝ ధీఝశ్రీబయిఝఅఱ ాశీఅస్త్రం" అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా సామాజిక అంశాలు, పురాణాలు, ఆధ్యాత్మిక విలువలు, సమాజ సమస్యలపై అవగాహన కలిగించే అనేక గీతాలు, సందేశాలను అందిస్తున్నారు. ఆమె కవితలు, వ్యాసాలు, పాటలు పలు దినపత్రికలు, వార్తాపత్రికల్లో ప్రచురితమై పాఠకుల ప్రశంసలు అందుకున్నాయి. కవి సమ్మేళనాల్లో పాల్గొని అనేక ప్రశంస పత్రాలు, అవార్డులు, నగదు బహుమతులు అందుకున్నారు. ఇప్పటివరకు ఆమెకు రాష్ట్రపతి అవార్డు, మాతృభాషపై విశిష్ట మహిళా పురస్కారం, ప్రతిభా పురస్కారం, నారీ శక్తి పురస్కారం వంటి గౌరవాలు లభించాయి. ఆమె రచనలలో "సంకీర్తన భక్తి గీతాలు", "వనజా గీత వనం" (కవితా సంపుటి) ప్రత్యేక ప్రాచుర్యం పొందాయి. తెలుగు భాష, సాహిత్య అభివృద్ధికి ఆమె చేస్తున్న సేవలు ప్రశంసనీయమైనవని సమితి సభ్యులు పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డిజిపిగా సీనియర్ బీసీ ఐపీఎస్ ను నియమించండి

**- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ అధికారుల పట్ల వివక్ష చూపడం సరికాదు.**

**- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:**
తెలంగాణ రాష్ట్రంలో త్వరలో ఖాళీ అయ్యే డీజీపీ పదవిని సీనియర్ బిసి ఐపీఎస్ అధికారితో భర్తీ చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిసి అధికారుల పట్ల వివక్ష చూపవద్దని ప్రాధాన్యత గల పోస్టులన్నీ కొన్ని సామాజిక వర్గాల వారికి కేటాయిస్తున్నారని నీతి,నిజాయితీ,నిబద్ధత కలిగిన బీసీలను కాదని పలుకుబడి ఉండి పైరవీలు చేసే వారికి పదవులు కట్టబెట్టవద్దని లింగంగౌడ్ అన్నారు. అగ్ర కులాల వారికి అగ్ర తాంబూలం వేస్తూ మెజారిటీగా ఉన్న బీసీల పట్ల వివక్ష చూపవద్దని ఈ సందర్భంగా లింగం గౌడ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు

పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న

## విద్యార్థులందరికీ హార్దిక శుభాభివందనాలు తెలియజేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:**
మార్చి 14 నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ హార్థిక శుభాకాంక్షలను బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ తెలియజేశారు. పరీక్ష రాసే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలన్నారు. పరీక్షలు విజయవంతంగా రాసి మీరంతా అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనసారా కోరుకుంటున్నాను.

## కామారెడ్డి లో పరిశ్రమల ఏర్పాటుపై విజ్ఞప్తి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 13**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో పారిశ్రామికవాడ ఏర్పాటు చేసి యువతకు,మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మకు విజ్ఞప్తి చేసినట్లు ఎం ఎల్ ఏ వెంకటరమణ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు ఏడు మండలాల్లో ప్రభుత్వ,ప్రైవేటు రంగాల సహకారంతో కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## భారత్ ఎంత పటిష్టంగా ఉన్నదో జరుగుతున్న యుద్ధాలను చూస్తే అర్థమవుతుంది

**- బొంగు రఘు గౌడ్ బిజెపి రాష్ట్ర నాయకులు**



**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:**
భారత ప్రధాని నరేంద్ర మోదీ గారిని ప్రపంచదేశాలు రెడ్ కార్పెట్ వేసి స్వాగతం పలుకుతుంటే భారత్ లో ఉన్న కొంత మంది మేధావుల కు మరియు సూడో సెక్యులర్ లకు రుచించక నిద్రపట్టడం లేదు. మోదీ గారి మీద పెరుగుతున్న గౌరవాన్ని తట్టుకోలేకపోతున్నారు. ప్రజలు గుర్తించని కొంతమంది భారత నాయకులని చెప్పుకుంటూ ట్రంప్ చెప్పినట్లు వింటూ.. అప్పుడప్పుడూ మోడీ గారి మీద విరుచుకు పడుతున్నారు. మోదీ మౌనంగా ఉంటున్నారు ట్రంప్ తో మాట్లాడడం లేదని, ట్రంప్ నీ తిట్టడం లేదని రకరకాల అవాకులు, చెవాకులు మాట్లాడుతున్నారు. ట్రంప్ మెప్పు పొందడానికి, బ్రతిమాలడానికి , మస్కా కొట్టడానికి ఇక్కడ ఉన్నది పాకిస్తాన్ ప్రధాని కాదు, భారత గడ్డ పై భారత మాత ముద్దుబిడ్డ , 140 కోట్ల ప్రజల నమ్మకం, విశ్వాసం మోదీ గారిని గుర్తుంచు కోవాలి. అమెరికా అనుకున్నట్లుగా యూరోపియన్ దేశాల మాదిరిగా భయపడుతూ అమెరికా రక్షణ కవచం ఆధార పడి భారత ప్రధాని మోడీ గారు లేరు. యూరప్ దేశాల మాదిరిగా భారత్ బలహీన పడుతున్న దేశం కాదు ఎమర్జ్ (ఎదుగుతున్న, అభివృద్ధి) అవుతున్న దేశం. భారత్ కి వంద, లక్షల అవకాశాలున్నాయి. ట్రంప్ అనుకున్నట్లు భారత్ ట్రేడ్ ఎకానమీ (వాణిజ్యం) మీద ఆధారపడి న వ్యవస్థ కాదు, వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం ..... ఇంకా అన్నంటిని కలిపి ఎదుగుతున్న శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ, 140 మంది భారతీయులున్న భారత ఎకానమీ . అమెరికా కామర్స్ మంత్రి అహంకారం తో మాట్లాడుతూ మోడీ గారు కాళ్ళ బేరానికి రాలేదు అమెరికా ను బ్రతిమిలాడలన్నది వారి ఆలోచనల గా ఉన్నది ట్రంప్ అసహనం కాకుండా ఉండడకోసం సంవత్సరా కాలంగా మోడీ గారు తెలివితో వాణిజ్య పరంగా చాలా చర్యలు తీసుకుంటున్నారు. ఇవీ అందరికీ అర్థం కావు , అర్థం అయ్యేలా భారత ప్రజలకు చెప్పరు, తప్పుడు సమాచారం ఇస్తారు. కానీ అమెరికాకు అది సరిపోవడం లేదు ట్రంప్ కోరుకునేది మోడీ పూర్తిగా లొంగిపవలనేది అది భారతీయులకు సాధ్యమా....,? తట్టుకోగలమా,....? ఇండియా వ్యవసాయ మార్కెట్ లోకి, డెయిరీ మార్కెట్ లోకి పెద్ద ఎత్తున అమెరికా ఉత్పత్తులు అనుమతించాలని మోదీ గారి పై తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు, కానీ మోదీ గారు భారతీయులకు కష్టం కలిగే, నష్టం కలిగించే ఏ చర్యలను ఒప్పుకునేది లేదనేది మోదీ గారి కశ్చితంగా చెప్పారు. అయితే ట్రంప్ ఎప్పుడూ కూడా ఇండియా పక్షాన నిల్చున్న సందర్భం లేదు పూర్తిగా పాకిస్తాన్ పక్కనే ఉంటారు. పాకిస్తాన్, బెలుచిస్తాన్ అమెరికాకు పూర్తిగా అప్పజెప్పి మీరు దోచుకపొండి, ఏమైన చేయండి తీవ్రవాదులున్న ఏమి చేయవద్దు, ఇండియా ను బెదిరించాలి అంటూ పూర్తిగా లొంగిన దేశం పాకిస్తాన్ . ఇండియా అది ఒప్పుకోదు ఇండియా వ్యవసాయ మార్కెట్ లోకి అమెరికా మొక్కజొన్న దించాలని చూస్తుంది మోదీ గారు ఒప్పుకోవడం లేదు, తెలంగాణ లో, భారత్ లో మొక్కజొన్న అడ్డగోలుగా ఉత్పత్తి అవుతుంది అమెరికా మార్కెట్ ఇక్కడ పెడితే ఇండియా వ్యవసాయ మార్కెట్ పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారని మోదీ గారు ఒప్పుకోవడం లేదు. మన దేశం లో వ్యవసాయ మార్కెట్ చాలా పెద్దది 49%శాతం వ్యవసాయం మీద ఆధారపడిన పెద్ద ఆర్థిక వ్యవస్థ. అమెరికాలో 2% శాతం రైతులు ఉంటారు. అమెరికా విపరీతమైన సబ్సిడీలు ఇచ్చి ఉత్పత్తులను చౌకగా చేస్తారు. అలా మనం చేస్తే భారత రైతులు, వ్యవసాయదారులు ఇక మిగలరు. ఇవన్నీ సాధ్యం కాదు కాబట్టి భారత మార్కెట్ ఒప్పుకోవడం లేదు. అలాగే భారత్ రష్యా నుంచి పూర్తి గా మార్కెట్ తెంచుకోవాలంటాడు. ట్రంప్ ను నమ్మితే నది సముద్రం లో ముంచే రకమని మోడీ గారికి తెలియంది కాదు. నూనె దిగుమతుల విషయం లో ఆలోచన చేయవచ్చు. డిఫెన్స్ విషయం లో అమెరికాను నమ్మి పూర్తిగా రష్యాను తెంచుకోలేము. చారిత్రకంగా రష్యా, భారత్ కు మంచి సంబంధాలు ఇనాటివి కావు ఒకప్పుడు 75 % శాతం దిగుమతులు రష్యా నుండి అందేవి, 2016 లో కూడా 62% శాతం వచ్చేడివి. ట్రంప్ విధానం పూర్తిగా కాళ్ల మీద పడాలనుకుంటున్నాడు. మేము చెప్పినట్లు వింటేనే స్నేహం అంటున్నాడు. అందువల్లనే మోదీ గారు ఫోన్ చేయడం లేదు, దానికి తోడుగా భారత లో ఉన్న కొంత మంది నాయకులు మోడీ గారు మౌన మెందుకు, ఎందుకు మాట్లాడడం లేదు, అని మేత ఆవులు మాట్లాడుతున్నారు. ఇది సరైన విధానం కాదని చరిత్ర తెలిసి మాట్లాడితే అందరికీ గౌరవం ఉంటుంది. మన మాటల ద్వారా భారత గౌరవం పెంచే విధంగా ఉండాలి కానీ మన విలువ తగ్గే విధంగా ఉండకూడదు. ఇవన్నీ అందరికీ అర్థం కావు, అర్థమయ్యేలా ప్రజలకు చెప్పరు రఘు గౌడ్ బొంగు.

## ఘనంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**- మహిళలకు పారిశుద్ధ కార్మికులకు చీరాల పంపిణీ**





**మహేశ్వరం, వెలుతురు మార్చి 13:**
మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈరోజు వాసవి కాలనీ లో నిర్వహించిన సేవా కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మహిళలకు పారిశుద్ధ కార్మికులకు చీరాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... చిలుక ఉపేందర్ రెడ్డి నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ, పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారు. యువతను ఏకం చేయడంలో ఆయన పాత్ర ప్రశంసనీయం. రాబోయే రోజుల్లో ఆయన రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నాను. పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా, నాయకుడిగా ఆయన సేవలు మహేశ్వరం నియోజకవర్గానికి ఎంతో అవసరం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ లిబండి మధుసూదన్ రావు,తలాట రమేష్ నేత, సురేష్, ముప్పిడి లింగస్వామి గౌడ్,బొడ్డుపల్లి మహేందర్, జ్ఞానేశ్వర్ యాదవ్,శేఖర్ ముదిరాజ్,పగడాల శ్రీశైలం, కళ్యాణ్ యాదవ్, రామారావు, నర్సింహ రెడ్డి, వెంకట్ రెడ్డి, పెద్ద పూర సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు

## నేటి అంజన్న ఆశీర్వాద యాత్రకు తరలిరండి.

**- బిజెపి నేత తోట సాగర్ పిలుపు...**



**కరీంనగర్ వెలుతురు మార్చి 13:**
భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఈనెల 14 శనివారం రోజున చేపట్టనున్న కొండగట్టు అంజన్న స్వామి ఆశీర్వాద పాదయాత్ర కు ప్రజలంతా తరలిరావాలని బిజెపి నాయకులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ పిలుపునిచ్చారు. 14వ తేదీ శనివారం ఉదయం 7 గంటలకు కరీంనగర్ చైతన్యపురి సమీపంలోని మహాశక్తి ఆలయం వద్ద నుండి ఘనంగా ప్రారంభమై కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వరకు పార్టీలకు అతీతంగా జరుగుతున్న ఈ పాదయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలు, యువత, హనుమాన్ దీక్షపరులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ పురోగతి పై సమీక్ష

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) మార్చి 13**
ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి గారు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు / జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (SIR) మ్యాపింగ్ పురోగతిపై సమీక్ష చేపట్టారు. జిల్లాల్లో మ్యాపింగ్ శాతాన్ని మరింత మెరుగుపరచాలని సూచించారు. అలాగే డెమోగ్రాఫికల్‌గా సమానమైన ఎంట్రీలు గుర్తింపు , వాటి పరిశీలనపై చర్చించారు. రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించే అంశంపై పలు సూచనలు చేశారు. SIR కు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో వీణ, తహసీల్దార్ హిమబిందు, కలెక్టర్ కార్యాలయం ఎన్నికల సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

## నేడే కరీంనగర్ నుండి కొండగట్టు దాకా "అంజన్న ఆశీర్వాద యాత్ర"

- **అంజన్నకు మొక్కులు చెల్లించేందుకు సంజయన్న పాదయాత్ర**
- **బండి సంజయ్ తో కలిసి పాదయాత్ర చేయనున్న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు....**
- **అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొనేందుకు భారీ ఎత్తున తరలిరానున్న కాషాయ దళం**
- **టెన్త్ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పోలీసులకు సహకరించాలని కోరిన కేంద్ర మంత్రి**
- **8 గంటల్లో 40 కి.మీల పాదయాత్ర చేసి అంజన్నకు మొక్కులు చెల్లించుకోనున్న బండి సంజయ్**
- **అంజన్న ఆశీర్వాద యాత్రను స్వాగతిస్తున్న భారీ ఎత్తున వెలిసిన ఫ్లెక్సీలు...**
- **మండుటెండలో దారి పొడవునా మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లను అందుబాటులో ఉంచనున్న స్వచ్ఛంద సంస్థలు**



**కరీంనగర్ వెలుతురు మార్చి 13:**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు శనివారం ఉదయం ప్రారంభించే "అంజన్న ఆశీర్వాద యాత్ర" లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని భారతీయ జనతా పార్టీ పక్షాన నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్ సహా ఆ పార్టీ ప్రజాప్రతినిధులంతా పాల్గొననున్నారు. రేపు ఉదయం 7 గంటలకు వీరంతా కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం వద్దకు చేరుకుంటారు. బీజేపీ పక్షాన కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నూతనంగా ఎన్నికైన బీజేపీ సర్పంచులు 108 మంది, 450 మంది వార్డు సభ్యులు, 54 మంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ఉన్నారు. వీరంతా బండి సంజయ్ తో కలిసి అడుగులో అడుగు వేసుకుంటూ పాదయాత్ర చేసేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు వేలాది మంది కాషాయ కర్తలు, భక్తమండళ్లు, స్వచ్ఛంద సంస్థలు, హనుమాన్ భక్తులు భారీ ఎత్తున బండి సంజయ్ తో కలిసి కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పాదయాత్ర చేసేందుకు సమాయత్తమవుతున్నారు. బీజేపీ పోలింగ్ బూత్ సభ్యుల నుండి పార్టీ రాష్ట్ర నాయకుల వరకు ప్రతి ఒక్కరూ ఈ పాదయాత్రలో పాల్గొంటున్నారు. మరోవైపు అంజన్న ఆశీర్వాద యాత్ర నేపథ్యంలో కరీంనగర్ అంతా కాషాయ మయమైంది. బండి సంజయ్ చేపట్టిన 'అంజన్న ఆశీర్వాద యాత్ర"కు వచ్చే వారికి స్వాగతం పలుకుతూ భారీ ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పెద్ద ఎత్తున అలంకరణ చేస్తున్నారు. మరోవైపు ఎండాకాలం ప్రారంభం కావడం... కరీంనగర్ లో నేడు 37 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మేరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తున్న నేపథ్యంలో.... పాదయాత్రలో పాల్గొనే వారికి అవసరమైన మంచి నీళ్లు, మజ్జిగ వంటి పానియాలను దారి పొడవునా అందుబాటులో ఉంచేందుకు బీజేపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నాయి. వీరితోపాటు స్వచ్ఛంద సంస్థలు, భక్తమండళ్ల నిర్వాహకులు సైతం స్వచ్ఛందంగా ఈ పాదయాత్రలో పాల్గొనే వారికి పులిహోర, మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లను అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో నిమగ్నమై ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ "అంజన్న ఆశీర్వాద యాత్ర"లో పాల్గొనేందుకు శుక్రవారం రోజు రాత్రి ఢిల్లీ నుండి బయలుదేరి అర్ధరాత్రి సమాయానికి కరీంనగర్ చేరుకుంటారు. శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ మహాశక్తి ఆలయం వద్దకు వెళతారు. అక్కడ అమ్మవారిని దర్శించుకుంటారు. మహాశక్తి ఆలయ ప్రాంగణం నుండే పాదయాత్ర ప్రారంభం కానుండటంతో.... బీజేపీ ప్రజాప్రతినిధులు, కాషాయ శ్రేణులు, భక్తమండళ్ల ప్రతినిధులంతా పొద్దున్నే అక్కడికే చేరుకుంటారు. వారితో కలిసి సరిగ్గా 7 గంటలకు బండి సంజయ్ "అంజన్న ఆశీర్వాద యాత్ర"ను ప్రారంభిస్తారు. అంజన్న ఆశీర్వాద యాత్రను పురస్కరించుకుని కరీంనగర్ నుండి కొండగట్టు వరకు అడగడుగునా బండి సంజయ్ కు మంగళహారతులు, పూల జల్లులు, వీర తిలకంతో స్వాగతం పలికేందుకు ఆయా ప్రాంతాల ప్రజలు, మహిళలు, కాషాయ సైనికులు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ నుండి కొండగట్టు వరకు పెద్ద ఎత్తున అలంకరణ చేసే పనిలో కాషాయ శ్రేణులు నిమగ్నమయ్యాయి. ప్రధానంగా 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు జరుగుతున్నందున....పాదయాత్ర సందర్భంలో రోడ్డుపై ట్రాఫిక్ జాం కాకుండా క్రమశిక్షణతో నడుస్తూ అంజన్న ఆశీర్వాద యాత్రను విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కాషాయ శ్రేణులను కోరారు. ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ఆధ్యాత్మిక భావన పెంపొందించేలా ఈ యాత్ర కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ హాజరై "అంజన్న ఆశీర్వాద యాత్ర"ను విజయవంతం చేయాలని విజప్తి చేశారు.

## భారతి బిల్డర్స్ సంస్థకు రూ. 4,74,17,729 కోట్ల భారీ జరిమానా

- చట్టవ్యతిరేక ప్రీ-లాంచ్ స్కీమ్ పేరుతో డబ్బు వసూలు
- పలు నిబంధనలు ఉల్లంఘన  కారణంగా డిఫాల్టర్ ప్రమోటర్‌గాప్రకటన
- కొనుగోలుదారులకు 60 రోజుల్లో నగదు  వాపసు చేయాలని ఆదేశాలు
- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రెరా అథారిటీ

**హైదరాబాద్,మార్చి13 వెలుతురు:**
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కొంపల్లిలోని 'భారతీ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్' ప్రాజెక్టుకు సంబంధించి భారతీ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ కఠిన చర్యలు తీసుకుంది. కొనుగోలుదారులు దాఖలు చేసిన ఫిర్యాదులను విచారించిన అథారిటీ, బిల్డర్ తీరును తీవ్రంగా తప్పుబట్టింది. 2021లో ప్రీ-లాంచ్ ఆఫర్ల ద్వారా కొనుగోలుదారుల నుండి భారీ మొత్తంలో నిధులు వసూలు చేసిన ప్రమోటర్, 24 నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చి విఫలమయ్యారు. కనీస చట్టబద్ధమైన అనుమతులు గానీ, రెరా రిజిస్ట్రేషన్ గానీ లేకుండానే నిధులు సేకరించడం మరియు ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టకపోవడంపై అథారిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. క్రమంలో, ప్రాజెక్టు పూర్తి అయ్యే సూచనలు కనిపించని నేపథ్యంలో, కొనుగోలుదారులు ఆ ప్రాజెక్టులో కొనసాగాల్సిన అవసరం లేదని అథారిటీ స్పష్టం చేసింది. బాధితులు చెల్లించిన పూర్తి మొత్తాన్ని తెలంగాణ రియల్ ఎస్టేట్ రూల్స్-2017 (రూల్ 15) ప్రకారం వడ్డీతో కలిపి 60 రోజుల్లో వాపసు చేయాలని ఆదేశించింది. ఈ ప్రాజెక్టు అభివృద్ధిలో భాగస్వాములైన మరో శ్రీ భారతి అనే సంస్థను సైతం ప్రమోటర్లుగా పరిగణిస్తూ, ఈ సంస్థలన్నీ ఉమ్మడిగా ఈ నగదును చెల్లించాలని తీర్పునిచ్చింది. ఈ వ్యవహారంలో చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను భారతి బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను 'డిఫాల్టర్ ప్రమోటర్‌గా ప్రకటించడమే కాకుండా, రూ. 3,55,63,297 భారీ జరిమానాను కూడా విధించింది. గతంలో ఇవే ఉల్లంఘనలకు సంబంధించి విధించిన రూ. 1,18,54,432 కోట్ల జరిమానాకు ఇది అదనమని పేర్కొంది.రెరా రిజిస్ట్రేషన్ లేని ప్రాజెక్టులలో 'ప్రీ-లాంచ్' ఆఫర్లు లేదా స్కీమ్‌లు చట్టం ప్రకారం పూర్తిగా నిషేధమని, అటువంటి పథకాల్లో పాల్గొనవద్దని కొనుగోలుదారులను తెలంగాణ రెరా హెచ్చరించింది. ఇటువంటి స్కీమ్‌ల ద్వారా రియల్ ఎస్టేట్ చట్టం ద్వారా లభించే కీలక రక్షణలను కొనుగోలుదారులు కోల్పోతారు. ముఖ్యంగా, రిజిస్ట్రేషన్ లేని ప్రాజెక్టు నిర్మాణంలో అథారిటీ పర్యవేక్షణ ఉండదు. ఎ÷-లానింగ్ అథారిటీ వద్ద ప్రాజెక్టు విస్తీర్ణంలో 10? విస్తీర్ణాన్ని మార్టిగేజ్ (తనఖా) చేయడం ద్వారా లభించే నియంత్రణ రక్షణలు, మరియు రెరా రిజిస్టర్డ్ ప్రాజెక్టులకు వర్తించే 'ఎస్క్రో' ప్రత్యేక బ్యాంకు ఖాతా నిబంధనల వంటి ఆర్థిక భద్రతలను కూడా కొనుగోలుదారులు పొందలేరని పేర్కొన్నది. అందువల్ల, కొనుగోలుదారులు ఏదైనా లావాదేవీ చేసే ముందు, సదరు ప్రాజెక్టు యొక్క రిజిస్ట్రేషన్ ను అధికారిక పోర్టల్ లో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని అథారిటీ స్పష్టం చేసింది.

## ఎపి హైకోర్టు జడ్జిగా జస్టిస్ లిసా గిల్ ప్రమాణం

- ప్రమానస్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్



**అమరావతి,మార్చి13 వెలుతురు:**
ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లిసా గిల్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ఆవరణలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆమెతో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు పంజాబ్, హరియాణ రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు నుంచి జస్టిస్ లిసా గిల్ ఏపీ హైకోర్టుకు బదిలీపై వచ్చారు. కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వుల మేరకు  ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఏపీ హైకోర్టులో జస్టిస్ లిసా గిల్ సీనియారిటీలో రెండో స్థానంలో కొనసాగుతారు. హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ఆ వెంటనే జస్టిస్ లిసా గిల్ సీజేగా నియమితులు కానున్నారు. ఏపీ హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ఆమె చరిత్ర పుటలకెక్కనున్నారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్  జనరల్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు సీనియర్ న్యాయవాదులు తదితరులు హాజరయ్యారు. ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తుల నియామకానికి ఆమోదం ఉండగా.. ప్రస్తుతం 33 మంది ఉన్నారు. జస్టిస్ లిసా గిల్ రాకతో ఈ సంఖ్య 34కు పెరిగింది. ప్రస్తుత సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఈ ఏడాది ఏప్రిల్ 24న పదవీ విరమణ చేయనున్నారు. ఆ తర్వాత ఆమె సీజేగా నియమితులు కానున్నారు. దీంతో ఏపీ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డ్ సృష్టించనున్నారు.

## ఇరాన్ అధ్యక్షుడు మసాద్‌కు ప్రధాని మోడీ ఫోన్

- పరిస్థితులు విపరీతం వైపు దారితీయడంపై ఆందోళన



**న్యూఢిల్లీ,మార్చి13 వెలుతురు:**
ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌కు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి ఫోన్ చేశారు. పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ తీవ్రత పెరగడం, యుద్ధంలో సామాన్య ప్రజలు, పౌరుల ఆస్తులు ధ్వంసం కావడంపై మోదీ విచారం వ్యక్తం చేశారు. ఈ ఉద్రిక్తతల నడుమ ఇరువైపులా ఎవరూ వెనక్కి తగ్గని నేపథ్యంలో పరిస్థితులు విపరీత పరిణామాల వైపు దారితీస్తుం డటంపై మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించారాయన. 'ఇరాన్ ప్రెసిడెంట్ డాక్టర్ మసౌద్ పెజెష్కియాన్‌తో ప్రాంతీయ పరిస్థితులపై చర్చించాను. అక్కడ ఉద్రిక్తతలు పెరగడం, పౌరుల ప్రాణనష్టం అలాగే పౌర మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లడంపై ఆందోళన చెందాను. భారతీయ పౌరుల భద్రత, వస్తువులు, నిరంతర ఇంధన సరఫరా వంటివి భారత్ ప్రాధాన్య అంశాలుగా ఉన్నాయి. అంతేకాకుండా.. శాంతి, స్థిరత్వానికి దేశం నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, సమస్యల పరిష్కారం కోసం చర్చలు, దౌత్యపరమైన జోక్యం అవసరమన్నాను' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా.. ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం నేటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయారు. దీంతో పశ్చిమాసియాలో పరిస్థితులు యుద్ధానికి దారితీశాయి. ఈ నేపథ్యంలో పది రోజుల వ్యవధిలో మోదీ ఆయా పశ్చిమాసియా దేశాల నేతలతో సంభాషించారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు ప్రారంభమైన వేళ ఇరాన్ ప్రధాని పెజెష్కియాన్‌తో తొలిసారి మాట్లాడారు మోదీ.

# ఎపి జెన్కో అద్భుత ప్రతిభ

- ఒకే రోజు 6160 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి
- అధికారులను అభినందించిన సిఎం చంద్రబాబు






**అమరావతి,మార్చి13( వెలుతురు):**
ఏపీ పవర్ జనరేషన్ కార్పొరేషన్ విజయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఏపీ జెన్కో ఒకే రోజు 6160 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి సాధించి సరికొత్త చరిత్ర సృష్టించిందని వ్యాఖ్యానించారు. ఈ నెల 11వ తేదీన, 6160 మెగావాట్ల ఉత్పత్తితో 93.19 శాతం సామర్థ్యాన్ని సాధించడం గొప్ప విషయమని తెలిపారు. ఈ రికార్డు ఒక్కరోజే సాధించడం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగానికి సాక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఘనత సాధించడంలో భాగస్వాములైన జెన్‌కో ఎ÷-లాంట్ల కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది, ఉన్నతాధికారులకు, శాఖా మంత్రికి, మొత్తం జెన్‌కో టీమ్‌కు సీఎం ప్రత్యేక అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వ 20 నెలల పాలనలో విద్యుత్ రంగం పుంజుకుని వెలుగులు జిమ్ముతోంది అనేందుకు ఈ ఘనత సాక్ష్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో జెన్‌కో సాధించే విజయాలు రాష్ట్రానికి మాత్రమే కాకుండా, దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఒకే రోజు 6160 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించటం జెన్‌కోకి చరిత్రాత్మక ఘనత అని వెల్లడించారు. ఈ విజయంతో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగం భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సృష్టించేందుకు సిద్ధమైందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

## శ్రీశైలంలో భక్తులపైకి దూసుకెళ్లిన బొలెరో

- అప్రమత్తం కావడంతో తప్పిన ముప్పు

**శ్రీశైలం,మార్చి13( వెలుతురు):**
శ్రీశైల మహాక్షేత్రంలోని టోల్ గేట్ వద్ద భక్తులపైకి బొలెరో వాహనం అదుపుతప్పి దూసుకెళ్లింది. వాహనం బ్రేక్ ఫెయిలై కూడలి వద్ద కొందరు కన్నడ భక్తులను ఢీకొడుతూ ముందుకెళ్లింది. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వీరిని దేవస్థానం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఉగాది మహోత్సవాలను పురస్కరించుకొని ఆలయానికి అధిక సంఖ్యలో కన్నడ భక్తులు వస్తున్నారు. ఈ క్రమంలో కొందరు గాయపడ్డారు. బొలెరీ దూసుకు వస్తుండడం గమనించి భక్తులు పక్కకు తప్పుకోవడంతో ముప్పు తప్పింది.




## తిరుమల లడ్డూపై పిటిషన్ కొట్టివేత

**న్యూఢిల్లీ,మార్చి13( వెలుతురు):**
తిరుమల లడ్డూ వ్యవహారంలో దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు ఈ వ్యవహారంపై కామెంట్లు చేయకుండా నిలువరించాలని మానూరు శ్రీనివాస్ పిటిషన్ వేశారు. ఈ కామెంట్లపై సీబీఐ ఎలాంటి దర్యాప్తు జరపలేదని పేర్కొన్నారు. అయితే.. దర్యాప్తు పెండింగ్‌లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోలేమని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేస్తూ పిటిషన్ కొట్టివేసింది. అన్ని అంశాలు పరిశీలించాకే సీబీఐతో సిట్ వేయించామని పేర్కొంది. ఏదైనా ఉంటే సీబీఐ ముందే చెప్పుకోవాలని సూచించింది.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



**హైదరాబాద్,మార్చి13( వెలుతురు):**
దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు మరోసారి తగ్గుముఖం పట్టాయి. గురువారంతో పోలిస్తే నేశుక్రవారం నాటి మార్కెట్లలో గోల్డ్, సిల్వర్ రేట్లు ఇంకాస్త దిగొచ్చాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం.. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో బంగారం, వెండి రేట్లను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధరపై రూ.980 పతనమై రూ.1,61,240కు చేరగా.. 22 క్యారెట్ల 10 గ్రాములపై రూ.900 తగ్గి రూ.1,47,800 వద్ద ట్రేడవుతోంది.ఇక వెండి విషయానికొస్తే.. క్రితం రోజుతో పోలిస్తే కిలో వెండిపై రూ.100 తగ్గింది. ప్రస్తుతం మార్కెట్లో కిలో వెండి ధర రూ.2,79,900గా ఉంది. అయితే.. గరిష్ఠాల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడమే ధరల తగ్గుదలకు కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.




https://epaper.velthuru.com

# వెలుతురు

cinema

## నాలుగేళ వివాహ బంధానికి చెల్లుచీటి

### ఆశను కోల్పోకుండా ముందుకు సాగాల్సిందే : హన్సిక



నటి హన్సిక తన భర్త నుంచి విడాకులు తీసుకుని,. నాలుగేళ్ల వివాహబంధానికి ముగింపు పలికారు విడాకుల అనంతరం ఆమె తాజాగా సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. పంజాబీ పదం 'చార్దీ కలా..' అని రాశారు. ఎప్పుడూ ఉత్సాహంతో ముందుకుసాగాలని.. ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆశను కోల్పోవద్దని దీని అర్థం. 2022 డిసెంబర్‌లో సోహైల్-హన్సిక వివాహం చేసుకున్నారు. వీరి వివాహాన్ని 'లవ్ షాదీ డ్రామా' అనే పేరుతో డాక్యుమెంటరీ సిరీస్‌గా కూడా విడుదల చేశారు. గతేడాది ఆగస్టులో ఆమె సోషల్ మీడియాలో పెళ్లి ఫొటోలు డిలీట్ చేయడంతో విడాకుల రూమర్స్ మొదలయ్యాయి. మార్చి 11న వీరికి కోర్టు విడాకులు మంజూరుచేసింది. టాలీవుడ్, కోలీవుడ్ ప్రేక్షకులను తన అందం, నటనతో అలరించిన ప్రముఖ నటి హన్సిక మోత్వాని వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్త నెట్టింట ఎంతగా వైరల్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోహైల్ కతూరియాని ప్రేమించి పెళ్లి చేసుకున్న హన్సిక అతనికి విడాకులు ఇచ్చినట్లు జోరుగా ప్రచారం సాగింది. కొంతకాలంగా ఈ జంట మధ్య విభేదాలు ఉన్నాయని ప్రచారం జరుగుతుండగా, ముంబైలోని బాంద్రా కోర్టు వీరి విడాకులను ఖరారు చేసిందని కొన్ని మీడియా వర్గాల్లో వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. అయితే తాజాగా హన్సిక తన సోషల్ మీడియాలో ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టింది. చర్ది కాలా ఆల్వేస్ అనే పంజాబీ కొటేషన్ షేర్ చేయగా, దాని అర్థం ఏంటంటే.. ఎలాంటి కష్టాలలో ఉన్నా కూడా పాజిటివ్‌గా, ధైర్యంగా ఉండాలని దీని అర్థం.అంటే తన జీవితంలో మరో కొత్త అధ్యాయం ప్రారంభించడానికి తాను సిద్ధంగా ఉన్నానని హన్సిక ఇన్‌డైరెక్ట్ కామెంట్ పెట్టి ఉంటుందని నెటిజన్స్ భావిస్తున్నారు. ఇక హన్సిక మోత్వానీ, వ్యాపారవేత్త సోహైల్ కతూరియా 2022 డిసెంబర్ 4న రాజస్థాన్‌లోని జైపూర్‌లో అట్టహాసంగా జరగగా, ఈ పెళ్లి వేడుక ఎంతో గ్రాండ్‌గా జరిగి అప్పట్లో సోషల్ మీడియాలో కూడా పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. పెళ్లి తర్వాత కొంతకాలం వరకు ఈ జంట సంతోషంగా జీవిస్తున్నట్లు కనిపించింది. అయితే పెళ్లి అనంతరం కొన్ని నెలలకే వీరిద్దరి మధ్య విభేదాలు మొదలయ్యాయని సినీ వర్గాల్లో ప్రచారం జరిగింది. గత కొంతకాలంగా హన్సిక తన భర్తకు దూరంగా ఉంటూ తల్లితో కలిసి నివసిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో హన్సిక తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి భర్తతో కలిసి ఉన్న పెళ్లి ఫోటోలను తొలగించడం కూడా ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది.

## డాల్బీ సినిమాస్ ఫార్మాట్‌లో


# 'పెద్ది 'సినిమా...

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) మార్చ్ 13 :** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ పాన్-ఇండియా చిత్రం 'పెద్ది' పై రోజురోజుకీ అంచనాలు తారాస్థాయికి చేరుతున్నాయి. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ విలేజ్ యాక్షన్ డ్రామాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్న ఈ చిత్రం భారీ స్థాయిలో రూపొందుతోంది. ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.




# అలా మొదలైంది మా ప్రేమ ప్రయాణం

### నయనికతో ప్రేమను పంచుకున్న అల్లు శిరీష్



టాలీవుడ్ యువ హీరో అల్లు శిరీష్ ఇటీవల పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. మార్చి 6న హైదరాబాద్‌లో జరిగిన ఘనమైన వేడుకలో తన ప్రియురాలు నయనిక రెడ్డిని వివాహం చేసుకున్నారు. ఈ పెళ్లి వేడుకకు కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. పెళ్లి తర్వాత ఈ జంట తమ తమ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అల్లు శిరీష్ తన లవ్ స్టోరీ, పెళ్లి నిర్ణయం, హనీమూన్ ప్లాన్స్ గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. అల్లు శిరీష్ తెలిపిన వివరాల ప్రకారం, నయనికను మొదటిసారి ఒక పార్టీలో కలిశానని చెప్పారు. ఆ పార్టీని హీరో నితిన్, ఆయన భార్య షాలిని కందుకూరి ఏర్పాటు చేశారు. అది హీరో వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి వివాహం సందర్భంగా జరిగిన పార్టీ అని ఆయన వివరించారు. నయనిక, శాలినికి బెస్ట్ ఫ్రెండ్ కావడంతో అక్కడే మొదటిసారి ఇద్దరం కలుసుకున్నామని చెప్పారు. ఆ పరిచయం క్రమంగా ప్రేమగా మారిందని శిరీష్ వెల్లడించారు. డేటింగ్ ప్రారంభించినప్పటి నుంచే ఇద్దరూ పెళ్లి గురించి మాట్లాడుకున్నామని అల్లు శిరీష్ తెలిపారు. భవిష్యత్తులో కుటుంబం ఏర్పాటు చేసుకోవాలని ఇద్దరికీ ఒకే అభిప్రాయం ఉందని చెప్పారు. తమకు పుట్టబోయే పిల్లలు ఇంట్లో తప్పకుండా తెలుగులో మాట్లాడాలని కూడా ఇద్దరూ నిర్ణయించుకున్నామని కూడా చెప్పారు. నయనికలో తనకు అత్యంత నచ్చిన విషయం ఆమె సెన్స్ ఆఫ్ హ్యూమర్ అని శిరీష్ చెప్పారు. ఆమె చాలా సూటిగా మాట్లాడుతుందని, ఏ విషయమైనా నేరుగా చెప్పేస్తుందని అన్నారు. ఏదైనా నచ్చకపోతే అదే విషయాన్ని స్పష్టంగా చెబుతుందని తెలిపారు. తన జీవితంలోని అన్ని విషయాలను ఆమెతో పంచుకుంటానని, తన సినిమాల గురించి కూడా నయనిక నిజాయితీగా అభిప్రాయం చెబుతుందని శిరీష్ వెల్లడించారు. ఒకసారి నయనికతో కలిసి కాఫీ షాప్‌కు వెళ్లిన విషయం బయటకు తెలిసి కుటుంబ సభ్యులకు కూడా సమాచారం వెళ్లిందని శిరీష్ చెప్పారు. స్నేహా రెడ్డి, నయనిక సోదరి నిహారిక మంచి స్నేహితులు కావడంతో వారి ప్రేమ గురించి కుటుంబంలో అందరికీ తెలిసిపోయిందని చెప్పారు. హనీమూన్ గురించి కూడా అల్లు శిరీష్ మాట్లాడారు. ప్రస్తుతం ఇద్దరూ తమ తమ పనుల్లో బిజీగా ఉన్నారని చెప్పారు. కొత్త అపార్ట్‌మెంట్‌ను రెడీ చేసుకుంటున్నామని, నయనిక కూడా తిరిగి తన పనితో బిజీ అయిందని చెప్పారు.

# అల్లు అర్జున్, అట్లీల ప్రాజెక్ట్‌పై కథనాలు

### ఆసక్తి రేకెత్తిస్తున్న తాజా వార్తలు

ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తున్న ప్రాజెక్టులలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ప్రముఖ దర్శకుడు అట్లీ కలయికలో రూపొందుతున్న సినిమా ఒకటి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌ను కేవలం పాన్ ఇండియా స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని రూపొందిస్తున్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే జవాన్ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న అట్లీ, ఈ కొత్త ప్రాజెక్ట్‌ను భారీ స్థాయిలో విడుదల చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని సమాచారం. ఈ నేపథ్యంలో సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికర వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సినిమా గ్లింప్స్‌ను బాలీవుడ్ బాద్షా షారూఖ్ ఖాన్ చేతుల మీదుగా విడుదల చేయాలని చిత్ర బృందం ఆలోచిస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది. ఒకవేళ ఇది నిజమైతే, అది సాధారణ ప్రమోషన్ మాత్రమే కాకుండా గ్లోబల్ మార్కెటింగ్ స్ట్రాటజీగా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికే అల్లు అర్జున్ పుష్ప2 సినిమాతో దేశవ్యాప్తంగా భారీ గుర్తింపు పొందారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాలు, ఉత్తరాది రాష్ట్రాల్లో ఆయనకు మంచి ఫ్యాన్ బేస్ ఏర్పడింది. అయితే షారుక్ ఖాన్‌కు ఉన్న అంతర్జాతీయ క్రేజ్ మరో స్థాయిలో ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఆయనకు కోట్లాది అభిమానులు ఉన్నారు. అందుకే షారుక్ ఖాన్ ఈ సినిమా గ్లింప్స్‌ను లాంచ్ చేస్తే, అది కేవలం ఒక ప్రాంతీయ సినిమా ప్రమోషన్‌గా కాకుండా 'ఇండియన్ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్'గా ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో సినిమాపై భారీ హైప్ ఏర్పడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. షారుక్ ఖాన్ సోషల్ మీడియా ద్వారా జరిగే ప్రచారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులకు చేరుతుంది. దీంతో అమెరికా, యూరప్, గల్ఫ్ దేశాలు వంటి విదేశీ మార్కెట్లలో సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులకు భారీ డిమాండ్ ఏర్పడే అవకాశముంది. ప్రస్తుతం ఈ వార్తలపై అధికారిక ప్రకటన వెలువడలేదు.



## సముద్ర ఖని కార్మేని సెల్వం

నేటి ఆధునిక కాలంలో డబ్బు, కుటుంబం మరియు మనుషుల ఆశయాల చుట్టూ తిరిగే ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'కార్మేని సెల్వం'. పాత్‌వే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అరుణ్ రంగరాజులు నిర్మాతగా, రామ్ చక్రి దర్శకత్వంలో తెలుగు, తమిళంలో రూపొందిన ఈ ద్విభాషా చిత్రం ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సముద్రఖని కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్ర పోషించగా, లక్ష్మీ ప్రియా, అభినయ, కార్తిక్ కుమార్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. ప్రముఖ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండగా, యువరాజ్ దక్షన్ ఛాయాగ్రహణం అందించారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. డబ్బు సంపాదించడానికి చాలా మార్గాలు ఉన్నాయి అంటూ విలక్షణ నటుడు సముద్రఖని చెప్పే పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైన ఈ టీజర్, నేటి సమాజంలో ఉన్న ఆర్థిక సవాళ్లను కళ్ళకు కట్టినట్లు చూపిస్తోంది. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ కల్చర్, ఈఎంఐల భారం, క్రిప÷-టో పెట్టుబడులు మరియు త్వరగా ధనవంతులు కావాలనే ఆశతో చేసే ప్రయత్నాలు మధ్యతరగతి జీవితాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో ఇందులో అర్థవంతంగా చూపించారు. సముద్రఖని తన కుటుంబంతో గడిపే హృద్యమైన సన్నివేశాలు ఒకవైపు, విదేశాల్లో ఒంటరిగా కనిపించే దృశ్యాలు మరోవైపు సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. టీజర్ చివర్లో 'రిచ్ కావాలంటే రిచ్ మనిషిలా ఖర్చు చేయడం నేర్చుకోవాలి? డబ్బు లేకపోతే అప్పు తీసుకుని ఖర్చు చేయాలి' అని సముద్రఖని చెప్పే డైలాగ్ నేటి వినియోగదారి తత్వానికి అద్దం పడుతోంది. సామాజిక సందేశంతో పాటు కమర్షియల్ విలువలతో రాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.




# ఓటిటిలోకి బార్డర్-2

బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన భారీ యుద్ధ చిత్రం 'బోర్డర్ 2'




బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లను సాధించి ప్రస్తుతం ఓటీటీ విడుదలకు సిద్ధమవుతోంది. 1997లో వచ్చిన క్లాసిక్ వార్ డ్రామా 'బోర్డర్'కు సీక్వెల్‌గా, అనురాగ్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జనవరి 23న థియేటర్లలో విడుదలై సుమారు రూ. 480 కోట్లకు పైగా వసూళ్లతో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ భారీ విజయం తర్వాత, ప్రముఖ అంతర్జాతీయ ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం మార్చి 20 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 1971 భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సాగే ఈ సినిమాలో సన్నీ డియోల్‌తో పాటు వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్, అహాన్ శెట్టి కీలక పాత్రల్లో నటించి మెప్పించారు.

## ఓటిటిలోకి రవితేజ భర్త మహాశయుకలు విజ్ఞప్తి

# మాస్ కాదాస్ ఫంకీ

మాస్ మహారాజా రవితేజ హీరోగా తెరకెక్కిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు' చివరకు ఓటిటిలోకి వచ్చేసింది. దర్శకుడు కిషోర్ తిరుమల రూపొందించిన ఈ సినిమాలో హీరోయిన్లుగా ఆషిక రంగనాథ్, డింపుల్ హయతి నటించారు. ఈ చిత్రం ఈ ఏడాది సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదలై మంచి స్పందనను అందుకుంది. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డీసెంట్ కలెక్షన్స్ సాధించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా రవితేజ స్టైల్ మాస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఫ్యామిలీ ఎలిమెంట్స్ కూడా ఉండటంతో ప్రేక్షకులు సినిమాను బాగా ఆదరించారు. మాస్ మహారాజా గత కొన్ని సినిమాలతో పోలిస్తే ఈ సినిమా థియేటర్లలో మంచి రన్‌ను నమోదు చేసింది. అయితే థియేటర్లలో విడుదలైన తర్వాత ఈ సినిమా ఓటీటీలోకి రావడానికి కొంత సమయం పట్టింది. ఇతర సినిమాలు తక్కువ సమయంలోనే ఓటిటిలోకి వస్తున్న నేపథ్యంలో 'భర్త మహాశయులకు' మాత్రం ఆలస్యంగా డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చింది. ఇక తాజాగా ఈ సినిమా ఓటిటి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటిటి ప్లాట్‌ఫార్మ్ జిఇఇ5 సొంతం చేసుకుంది. ఈ చిత్రాన్ని తెలుగు మాత్రమే కాకుండా తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ప్రేక్షకులకు అందుబాటులో ఉంచారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా కయాదు లోహర్ హీరోయిన్ గా దర్శకుడు అనుదీప్ కే వి తెరకెక్కించిన ఫన్ డ్రామా చిత్రమే 'ఫంకీ' థియేటర్స్ లో ఒక డిజప్పాయింట్ చేయగా, ఈ మూవీ ఓటీటీలో ఈ సినిమా స్ట్రీమింగ్ కి వచ్చేసింది. ఈ చిత్రాన్ని పాపులర్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో ఈ సినిమా నేటి నుంచి అందుబాటులోకి వచ్చింది. అనుదీప్ గత సినిమా ప్రిన్స్ కూడా థియేటర్స్ తర్వాత ఓటీటీ లోకి వచ్చాక ఓ వర్గం ఆడియెన్స్ ని ఫ్యాన్స్ చేసుకుంది. మరి అలానే ఫంకీ కి కూడా జరుగుతుందా లేదా అనేది వేచి చూడాలి.

## నిజామాబాద్ జిల్లాలో
# ఘోర రోడ్డు ప్రమాదం

- టూరిస్ట్ బోల్తాపడి నలుగురు ప్రయాణికుల మృతి
- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
- సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు



**నిజామాబాద్,మార్చి13( వెలుతురు):**
నిజామాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందల్వాయి మండలంలోని గన్నారం శివారులో ఉన్న బ్రహ్మంగారి ఆలయం సమీపంలో 44వ జాతీయ రహదారిపై టూరిస్ట్ బస్సు అర్ధరాత్రి 2 గంటల సమయంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మృతిచెందగా.. పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. హుటాహుటిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... టూరిస్ట్ బస్సు వేగంగా ప్రయాణిస్తుండగా.. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం తో బస్సు ఒక్కసారిగా బోల్తా పడింది. ఈ ప్రమాదం గన్నారం గ్రామ శివారులోని బ్రహ్మంగారి ఆలయం దగ్గర చోటుచేసుకుంది. ఈ ఘటన జరిగిన సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ బస్సు హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్ వెళ్తుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు గాయపడిన వారిని బయటకు తీసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులకు, అత్యవసర సేవలకు సమాచారం అందించారు. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. బస్సు బోల్తా పడిన సమయంలో తీవ్ర గాయాల కారణంగా వారు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఈ ఘటనతో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడగా వారిని స్థానికుల సహాయంతో సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఇతర పెద్ద ఆస్పత్రులకు తరలించినట్లు సమాచారం. వైద్యులు గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు రెస్క్యూ బృందాలు శ్రమించాయి. ఈ ఘటనతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ జాం అయింది. అనంతరం ట్రాఫిక్‌ను క్లియర్ చేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డ్రైవర్ నిర్లక్ష్యం, ఇతర సాంకేతిక కారణాల వల్ల ప్రమాదం జరిగిందా అనే కోణంలో విచారణ చేస్తున్నారు.

# ఉద్దానం బాధితులకు ఊరట

- అందుబాటులోకి పలాస కిడ్నీ సెంటర్



**శ్రీకాకుళం,మార్చి13( వెలుతురు):**
శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంత ప్రజల దశాబ్దాల కల నెరవెరబోతోంది. కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు అండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలాసలో చారిత్రాత్మక అడుగు వేసింది. పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌లో రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా, తొలి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ ఆపరేషన్‌ని నిర్వహించనున్నారు. దేశంలోని ప్రముఖ కిడ్నీ మార్పిడి నిపుణులు ప్రత్యేకంగా పలాసకు విచ్చేసి స్థానిక వైద్యులతో కలిసి ఈ క్లిష్టమైన పక్రియను విజయవంతంగా పూర్తి చేయనున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తోంది. పలాస సెంటర్ అభివృద్ధికి రూ. 12 కోట్ల నిధులు మంజూరు చేసి, ఆపరేషన్ థియేటర్ల ఆధునికీకరణ, డయాలసిస్ యూనిట్లు, పోస్ట్ - ఆపరేటివ్ కేర్ సెంటర్లను బలోపేతం చేసింది. పేద రోగులకు ఎక్కువ ఖర్చుతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో పొందే కిడ్నీ మార్పిడి చికిత్సను పలాస కేంద్రంలోనే ప్రభుత్వం బాధ్యతగా నిర్వహిస్తోంది. గతంలో కిడ్నీ సమస్యల చికిత్స కోసం ఉద్దానం వాసులు విశాఖపట్నం, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లేవారు. ఇప్పుడు పలాసలోనే ఈ సదుపాయం రావడం వల్ల ప్రయాణ భారం తగ్గుతోండటంతో పాటు అత్యవసర సందర్భాల్లో ప్రాణాలు కాపాడే అవకాశాలు మెరుగుపడతాయి. కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ద్వారా నిరంతరం స్క్రీనింగ్ పరీక్షలు, మందుల పంపిణీ జరుగుతుంది. పేద రోగులకు ప్రైవేట్ ఆస్పత్రులలో లక్షల రూపాయలు ఖర్చయ్యే చికిత్స ఇక్కడ ఉచితంగా లేదా రాయితీపై అందుబాటులో ప్రభుత్వం తీసుకువచ్చింది.

## చందానగర్ ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

- కాలి బూడిదైన ఫర్నీచర్ సామాన్లు



**హైదరాబాద్,మార్చి13( వెలుతురు):**
నగరంలోని చందానగర్ ప్రాంతంలో ఉన్న ఒక ఫర్నిచర్ దుకాణంలో గురువారం అర్ధరాత్రి తర్వాత భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో దుకాణంలోని ఐదు అంతస్తుల్లో నిల్వ చేసిన ఫర్నిచర్ మొత్తం తగలబడింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుంది. 7 ఫైర్ ఇంజన్లు, 11 వాటర్ ట్యాంకర్లతో మంటలను అదుపులోకి తెచ్చారు. దుకాణం ఐదు అంతస్తుల భవనంలో ఉండటం, లోపల సోఫాలు, బెడ్‌లు, టేబుల్స్ తదితరాలు ఉండడం వల్ల మంటలు వేగంగా వ్యాపించినట్లు తెలుస్తోంది. అగ్నిప్రమాదానికి కారణం ఏంటనేది తెలియాల్సి ఉంది. షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజీ లేదా ఇతర కారణాలు ఉండవచ్చని భావిస్తున్నారు. పోలీసులు, అగ్నిమాపక అధికారులు సంయుక్తంగా ఘటన స్థలంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదం కారణంగా చందానగర్ ప్రాంతంలో కొంత వరకూ సేవలకు అంతరాయం కలిగినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# స్టైఫండ్ కోసం రైతు బిడ్డల ఆవేదన

*ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ఆమరణ నిరాహార దీక్ష*



**- యంగలి గోపి గౌడ్**
**వ్యవసాయ విద్యార్థి నేత**







**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:**
తెలంగాణలో వ్యవసాయ అభివృద్ధికి శాస్త్రీయ దిశను చూపుతున్న ప్రముఖ విద్యా సంస్థ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం. రాష్ట్ర రైతులకు ఉపయోగపడే పరిశోధనలు, కొత్త సాంకేతిక పద్ధతులు, మెరుగైన పంట రకాలను అభివృద్ధి చేయడంలో ఈ విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషిస్తోంది. అయితే ఇదే విశ్వవిద్యాలయంలో పరిశోధన చేస్తున్న పీజీ మరియు పీహెచ్‌డీ విద్యార్థులు ప్రస్తుతం తమ కనీస హక్కుల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.

**స్టైఫండ్ అమలు చేయాలని విద్యార్థుల డిమాండ్**

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చదువుతున్న పీజీ విద్యార్థులకు నెలకు రూ. 12,000 మరియు పీహెచ్‌డీ విద్యార్థులకు రూ. 15,000 స్టైఫండ్‌ను వెంటనే అమలు చేయాలని విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. పరిశోధనలో పూర్తిగా నిమగ్నమై ఉండే విద్యార్థులకు కనీస ఆర్థిక భద్రత అవసరమని వారు చెబుతున్నారు.

**రైతు కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు**

వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులలో చాలా మంది రైతు కుటుంబాల నుంచే వచ్చినవారు. గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన ఈ యువత చిన్ననాటి నుంచే వ్యవసాయ జీవన విధానాన్ని దగ్గరగా చూసినవారు. వర్షాభావం, పంట నష్టం, మార్కెట్ అస్థిరత, అప్పుల భారంతో పోరాడే రైతు కుటుంబాల పరిస్థితులు వారికి తెలిసినవే. అందుకే ఈ విద్యార్థులు వ్యవసాయ విద్యను కేవలం ఉద్యోగ అవకాశంగా కాకుండా రైతుల సమస్యలకు పరిష్కారాలు కనుగొనే లక్ష్యంతో ఎంచుకుంటారు.

**పరిశోధన వెనుక ఉన్న కష్టమైన ప్రయాణం**

పీజీ మరియు పీహెచ్‌డీ స్థాయిలో జరిగే వ్యవసాయ పరిశోధనలు ఎంతో కష్టసాధ్యమైనవి. ప్రయోగశాలల్లో అధ్యయనం చేయడం, పరిశోధన క్షేత్రాల్లో ప్రయోగాలు నిర్వహించడం, పంటలపై దీర్ఘకాలిక పరిశీలనలు చేయడం, డేటాను విశ్లేషించడం వంటి అనేక పనులు విద్యార్థుల రోజువారీ జీవితంలో భాగం. ఒక చిన్న పరిశోధన ఫలితం సాధించడానికి కూడా నెలలు, కొన్నిసార్లు సంవత్సరాల పాటు కృషి చేయాల్సి వస్తుంది. అయినప్పటికీ రైతులకు ఉపయోగపడే పరిజ్ఞానం అందించాలనే లక్ష్యంతో విద్యార్థులు తమ శ్రమను కొనసాగిస్తారు.

**ఆర్థిక సమస్యలతో విద్యార్థుల ఇబ్బందులు**

ఇలాంటి పరిస్థితుల్లో పరిశోధన చేస్తున్న విద్యార్థులకు ఆర్థిక భద్రత లేకపోవడం పెద్ద సమస్యగా మారుతోంది. హాస్టల్ ఖర్చులు, ఆహారం, పుస్తకాలు, పరిశోధన అవసరాలు వంటి అనేక ఖర్చులు విద్యార్థులపై పడుతున్నాయి. రైతు కుటుంబాల నుంచి వచ్చిన చాలా మంది విద్యార్థులకు కుటుంబాల నుంచి పెద్దగా ఆర్థిక సహాయం అందడం కూడా సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో పీజీ విద్యార్థులకు రూ. 12,000 మరియు పీహెచ్‌డీ విద్యార్థులకు రూ. 15,000 స్టైఫండ్‌ను వెంటనే అమలు చేయాలని వారు కోరుతున్నారు.

**వ్యవసాయ భవిష్యత్తుకు పరిశోధన కీలకం**

వ్యవసాయ రంగం ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. వాతావరణ మార్పులు, నీటి కొరత, నేల ఆరోగ్యం తగ్గడం వంటి సమస్యలు రైతులను ప్రభావితం చేస్తున్నాయి. ఈ సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు కనుగొనడంలో వ్యవసాయ పరిశోధన కీలక పాత్ర పోషిస్తుంది. వ్యవసాయ విద్యార్థుల పరిశోధనలు భవిష్యత్ వ్యవసాయ అభివృద్ధికి పునాది వేస్తాయి. అందుకే వారి సమస్యలను పరిష్కరించడం వ్యవసాయ రంగ అభివృద్ధికి కూడా అవసరం.

**స్పందన కోసం ఎదురు చూపులు**

పీజీ విద్యార్థులకు రూ. 12,000 మరియు పీహెచ్‌డీ విద్యార్థులకు రూ. 15,000 స్టైఫండ్‌ను వెంటనే అమలు చేయాలని విద్యార్థులు కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. రైతు కుటుంబాల నుంచి వచ్చిన ఈ విద్యార్థుల ఆవేదనపై ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు స్పందించాలని వారు ఆశిస్తున్నారు

## కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ పవార్ స్వగృహంలో ఘనంగా ఇఫ్తార్ విందు

- ఇఫ్తార్ విందులతో సమాజంలో మత సామరస్యం మరింత బలపడుతుంది...
- మాజీ ఐడీసీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్...







**జహీరాబాద్ వెలుతురు మార్చి 13:**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ పట్టణంలోని చిన్న హైదరాబాద్ వార్డులో జిల్లా కాంగ్రెస్ నాయకుడు పవార్ శ్రీనివాస్ నాయక్ స్వగృహంలో శుక్రవారం ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ఐడీసీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మొహమ్మద్ యూనుస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సామాజిక ప్రముఖులు, గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఉపవాసం ముగిసిన అనంతరం ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసి ఉపవాస విరమణ చేశారు. అనంతరం అందరూ కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ మాసం ఆధ్యాత్మికతను, సోదరభావాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఐడీసీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైన కాలమని పేర్కొన్నారు. ఈ నెలలో భక్తి శ్రద్ధలతో రోజాలు పాటిస్తూ రోజుకు ఐదుసార్లు నమాజ్ చేయడం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెరుగుతుందని తెలిపారు. రంజాన్ సమయంలో పేదలకు జకాత్, ధనధర్మాలు చేయడం ద్వారా సమాజంలో సమానత్వం పెంపొందుతుందని అన్నారు. అలాంటి సేవా కార్యక్రమాలు చేసిన వారికి జీవితంలోనే కాక మరణానంతరం కూడా గొప్ప స్థానం లభిస్తుందని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు పవార్ శ్రీనివాస్ నాయక్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం అభినందనీయమని తన్వీర్ అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మత సామరస్యాన్ని బలోపేతం చేస్తాయని, అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువస్తాయని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాండు ముదిరాజ్, చవాన్ వకిల్ నాయక్, నాయకులు మొహమ్మద్ నజీరోద్దీన్, మొహమ్మద్ సిరాజ్, పవార్ బిక్కు, మాజీ సర్పంచ్ నాగు చవాన్, నరేష్ నాని, ప్రవీణ్ స్వామి, ఓంకార్, సురేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు. చిన్న హైదరాబాద్ ప్రాంతానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఇఫ్తార్ విందులో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మొహమ్మద్ తన్వీర్, మున్సిపల్ చైర్మన్ మొహమ్మద్ యూనుస్ తదితరులను జిల్లా కాంగ్రెస్ నాయకుడు పవార్ శ్రీనివాస్ నాయక్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమం సోదరభావం, పరమత సహనానికి ప్రతీకగా నిలిచింది.

# మహిళలకు నెలసరి సెలవులతో సమస్య

- వారికి ఎవ్వరూ ఉద్యోగాలివ్వరేమో
- చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అనుమానం



**న్యూఢిల్లీ,మార్చి13( వెలుతురు):**
మహిళలకు తప్పనిసరిగా నెలసరి సెలవులు ఇస్తే, దాని వల్ల మహిళలకే సమస్య ఉత్పన్నం అయ్యే అవకాశాలు ఉన్నాయని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. ఒకవేళ బహిష్టు సమయంలో మహిళలకు లీవులు తప్పనిసరిగా ఇవ్వాలన్న చట్టాన్ని అమలు చేస్తే దాని వల్ల ఎవరు కూడా మహిళలను ఉద్యోగంలోకి తీసుకోరేమో అని సీజేఐ పేర్కొన్నారు. అలాంటి చట్టాలు తయారు చేయడం వల్ల పనిచేస్తున్న మహిళల్లో మానసికమైన భయాందోళనలు కలిగే అవకాశాలు ఉన్నట్లు కోర్టు తెలిపింది. పురుషుల కన్నా తాము తక్కువ అన్న భావన వారిలో కలుగుతుందని సీజే తెలిపారు. మహిళలకు నెలసరి సమయంలో కచ్చితంగా లీవులు ఇవ్వాలన్న చట్టాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించాలని న్యాయవాది శైలేంద్ర మణి త్రిపాఠి తన పిటీషన్‌లో కోరారు. ఈ నేపథ్యంలో ఇవాళ విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసం.. అలాంటి చట్టాలతో మహిళలకే సమస్య వస్తుందని పేర్కొన్నది. రుతుక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, భిన్నమైన రీతిలో ఆ అంశాలపై సెన్సిటైజ్ చేయాలని, కానీ నెలసరి లీవులను తప్పనిసరి చేస్తూ చట్టాలను రూపొందిస్తే, అప్పుడు మహిళలను ఎవరూ ఉద్యోగంలో నియమించుకోలేరని సీజేఐ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం పిటీషనర్‌కు వార్నింగ్ ఇచ్చింది. ఉద్యోగాలు ఇచ్చే వ్యక్తుల మైండ్‌సెట్ మీకు తెలియదని, ఇలాంటి చట్టాలు చేస్తే, వాళ్లు మహిళలను రిక్రూట్ చేసుకోరని సీజే తన తీర్పులో అన్నారు. విద్యార్థినులైనా వర్కింగ్ ప్రొఫెషనల్స్ అయినా .. నెలసరి సమయంలో మహిళలకు లీవులు ఇవ్వాలని పిటీషనర్ కోరారు. అయితే ఇలాంటి అభ్యర్థనల వల్ల భయాందోళనలు పెరుగుతాయని చీఫ్ జస్టిస్ అన్నారు. మహిళలను బలహీనులుగా చూస్తారని, నెలసరి వల్ల వారికి ఏదో చెడు జరుగుతుందని భావిస్తారన్నారు. సీనియర్ అడ్వకేట్ ఎంఆర్ షాంషాద్ మాట్లాడుతూ.. 2013లో కేరళ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని గుర్తు చేశారు. అన్ని వర్సిటీలకు చెందిన మహిళా విద్యార్థినులకు నెలసరి లీవులు మంజూరీ చేసిందని, సీఎం పినరయి విజయన్ సర్కారు ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు చెప్పారు. ప్రైవేటు కంపెనీలు కూడా ఇలాంటి సడలింపులు ఇచ్చినట్లు అడ్వకేట్ షంషాద్ తెలిపారు. అయితే ఈ అంశంపై చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. అవన్నీ ఆ క్షణం తీసుకున్న నిర్ణయాలని, ఒకవేళ తప్పనిసరి చేస్తూ చట్టాన్ని రూపొందిస్తే, అప్పుడు మహిళలకు ఎవరూ ఉద్యోగాలు ఇవ్వరని అన్నారు. న్యాయవ్యవస్థలో కానీ, గవర్నమెంట్ ఉద్యోగాల్లో కానీ వాళ్లను తీసుకోరన్నారు. వాళ్ల కెరీర్ ముగుస్తుందని, ఇంటి వద్దే కూర్చోవాలని అంటారన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com